


16వ పేజీలో...

## సర్వే సిబ్బందికి సహకరించాలి

## తప్పుడు సమాచారం ఇవ్వవద్దు

కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 07, నవంబర్ 2024 16 పేజీలు




2 లో..

### విద్యా వ్యవస్థపై కలెక్టర్

## నిఘా పెట్టాలి

- వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్న విద్యా వ్యవస్థ
- విద్యా వ్యవస్థను బ్రష్టు పట్టిస్తు ఆరేళ్లుగా ఒకే జిల్లాలో తిష్ట వేసిన జిల్లా విద్యా శాఖ అధికారి
- అడ్డూ అదుపు లేని అక్రమ డిప్యూటేషన్లు
- అక్రమ డిప్యూటేషన్‌కు సహకరించిన అధికారులపై లోకయుక్తలో ఫిర్యాదు చేసిన గ్రామస్థులు
- కొట్టొచ్చినట్టు కనబడుతున్న అధికారుల పర్యవేక్షణ...
- గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం
- ఆందోళనలు నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- చేతులెత్తేస్తున్న ఉన్నతాధికారులు

చింతపల్లి, ప్రభాతవార్త



# కల్లాల నుంచి.. కదలని ధాన్యం

## కర్షకులకు తప్పని కన్నీళ్లు

- కేంద్రాలను ప్రారంభించి చేతులెత్తేసిన నిర్వాహకులు
- గింజ తూకం వేయలేని కొన్ని మండలాలు

భువనగిరి నవంబర్ 6, ప్రభాత వార్త : కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 20 రోజులు గడిచిపోతున్న నేటికీ కొన్ని మండలాల్లో గింజ తూకం వేసిన దాఖలాలు లేకపోవడం పట్ల వ్యవసాయ రైతంగ్నా దుమ్మెత్తి పోస్తుంది .ప్రభుత్వం ఒకవైపు ఆరగాలం చెమట ఓడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు



2 లో..



2 లో..

### మునుగోడులో కలెక్టర్ త్రిపాఠి

## సుడిగాలి పర్యటన

- తప్పులు లేకుండా కులజనగణన చేయాలి
- పత్తి ,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖి
- తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

మునుగోడు, 6నవంబర్,ప్రభాతవార్త: సమగ్ర కటుంబ సర్వేను తప్పులు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం మునుగోడు మండలంలోని గూడపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబాలు,వంటలు వేరుగా ఉన్నప్పుడు మాత్రమే రెండు కుటుంబాల కింద పరిగణించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో సర్వే వివరాలు తప్పుగా నమోదు చేయవద్దని, పూర్తి వివరాలు జాగ్రత్తగా నింపాలని అన్నారు.గుడిసెలో



# సమగ్ర కుటుంబ.. సర్వే ప్రారంభం

- ఇళ్ల గుర్తింపు ప్రారంభం
- 175 కుటుంబాలు ఒక బ్లాకుగా వర్గీకరణ
- ప్రతి పది మంది ఎన్యుమ రేటర్లకు ఒక పరిశీలకుడు
- సమాచారము వెంటనే ఆన్లైన్లో నమోదు
- 75 ప్రశ్నలతో కుటుంబ సర్వే

ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ ప్రభుత్వము ఇంటింటి సమగ్ర సర్వేను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రభుత్వము ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టేందుకు నిర్ణయించింది. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఈ సర్వే మూడువారాలపాటు కొనసాగుతుంది. ఈనెల 30 వరకు సర్వేను పూర్తి చేసేందుకు నిర్ణయించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో సర్వే ప్రారంభమైంది. ఆయా జిల్లాల కలెక్టర్లు సర్వేను పరిశీలించారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా సమగ్ర సర్వేను నిర్వహించాలని ఎన్యుమరేటర్లను ఆదేశించారు. దీంతో అత్యంత జాగ్రత్తగా సర్వే నిర్వహిస్తున్నారు. ఈనెల 8వ తేదీ వరకు ఇళ్ల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుంది. ఈ నెల 9 నుండి 75 ప్రశ్నలతో కుటుంబ సర్వే కొనసాగుతుంది. సర్వే వివరాలను ప్రతిరోజు ఆన్లైన్ లో నమోదు చేస్తారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమగ్ర సమాచారాన్ని నమోదు చేసేందుకు సర్వం సిద్ధం చేశారు.



2 లో..

# కల్లాల నుంచి కదలని ధాన్యం కర్షకులకు తప్పని కన్నీళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

ధర కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్రస్థాయిలోని అధికారుల నిర్లక్ష్యం మూలంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొన్ని కొనుగోలు కేంద్రాల్లో నేటికీ ఏ ఒక్క రైతు ధాన్యాన్ని తూకం వేసిన దాఖలాలు లేవు. అంగు ఆర్భాటలు నడుమ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి క్షేత్రస్థాయిలోని అధికారులు చేతులు దులుపుకుంటున్న వాతావర్నణ అనేక మండలాల్లో కనిపిస్తుంది . ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండల కేంద్రాలను ప్రారంభించి చేతులెత్తేసిన నిర్వాహకులుగింజ తూకం వేయలేని కొన్ని మండలాలు భువనగిరి నవంబర్ 6, ప్రభాత వార్త. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 20 రోజులు గడిచిపోతున్న నేటికీ కొన్ని మండలాల్లో గింజ తూకం వేసిన దాఖలాలు లేకపోవడం పట్ల వ్యవసాయ రైతంగ్గా దుమ్మెత్తి పోస్తుంది .ప్రభుత్వం ఒకవైపు ఆరగాలం చెమట ఓడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్రస్థాయిలోని అధికారుల నిర్లక్ష్యం మూలంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొన్ని కొనుగోలు కేంద్రాల్లో నేటికీ ఏ ఒక్క రైతు ధాన్యాన్ని తూకం వేసిన దాఖలాలు లేవు. అంగు ఆర్భాటలు నడుమ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి క్షేత్రస్థాయిలోని అధికారులు చేతులు దులుపుకుంటున్న వాతావర్నణ అనేక మండలాల్లో కనిపిస్తుంది . ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండల పరిధిలోని 421 గ్రామ పంచాయతీల పరిధిలో 369 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా అధికారులు ప్రతిపాదన సిద్ధం చేసినప్పటికీ నేటికీ కేవలం 296 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రారంభించినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి ఇందులో కేవలం 168 కొనుగోలు కేంద్రాల ద్వారా 18470 పెట్టి టన్నుల ధాన్యాన్ని 1524 మంది రైతులు నుంచి కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడిస్తున్నాయి కాగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోయిన ప్రారంభించినట్లు కొన్ని మండలాల్లోని క్షేత్రస్థాయి అధికారులు సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. జిల్లాలో ఇప్పటివరకు 18470 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేస్తే రైతులకు సుమారుగా 42 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లింపులు జరగాల్సి ఉంది. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కేవలం 62 మంది రైతుల గాను 793 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన సుమారుగా ఒక కోటి 84 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 369 కొనుగోలు కేంద్రాల్లో 234 కొనుగోలు కేంద్రాలను పిఎ సిఎస్ సారధ్యంలో, 122 కొనుగోలు కేంద్రాలను ఐకెపి సారధ్యంలో, 13 కొనుగోలు కేంద్రాలు ఎఫ్ పి ఓ కేంద్రాల సారాధ్యంలో ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలను మొక్కుబడిగా కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్న చేతల స్థాయిలోని సంబంధిత శాఖ అధికారులపై కూడా జలపించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేటికీ కొన్ని మండలాల్లో ఏ ఒక్క రైతు నుంచి గింజ తూకాలు వేసిన దాఖలాలు లేవు .ఇందులో గుండాల మండలం మొదటి వరుసలో నిలువనుంది. ఇదే పరిస్థితి జిల్లాలో మరికొన్ని మండలాల్లో నెలకొన్నట్లు సమాచారం. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అందుకు సంబంధించిన పరికరాలను కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయకపోతుండడంతో పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోయకుండా అడ్డికి పావు శేరు మధ్య దళారి వ్యాపారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొన్న సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించకపోతుండడంతో సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో 40 శాతం వరి పంట కోసినప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో తూకాలు జరగకపోతుండడంతో విసిగి వేసారిన అనేక మంది రైతులు వే బ్రిడ్జి కేంద్రాల వద్ద వ్యాపారులు ఏర్పాటుచేసిన పొనుగల కేంద్రాల్లో అమ్ముకుంటున్న సంఘటనలు జిల్లాలో అనేక ఉన్నాయి. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేస్తూ విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే సంబంధిత అధికారులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ హెచ్చరికలు జారీ చేస్తున్న దాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించే క్షేత్రస్థాయి అధికారులు కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూసిన పాపాన పోకపోతుండడంతో అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2023 24 ఖరీఫ్ పంట కాలంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,65,197 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ,2023 24 రబి పంట కాలంలో 2 లక్షల 70 వేల ఆరువందల 35 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తుండగా ప్రస్తుతం జిల్లాలో మాత్రం కొనుగోలు కేంద్రాల ప్రారంభించి 20 రోజులు గడుస్తున్న కేవలం 18 470 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఖరీదు చేసినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చేతులెత్తేసిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటే తప్ప రైతుల ధాన్యం కల్లాల నుంచి కదలలేని వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

### కల్లాల నుంచి కదలని ధాన్యం

పరిధిలోని 421 గ్రామ పంచాయతీల పరిధిలో 369 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా అధికారులు ప్రతిపాదన సిద్ధం చేసినప్పటికీ నేటికీ కేవలం 296 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రారంభించినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి ఇందులో కేవలం 168 కొనుగోలు కేంద్రాల ద్వారా 18470 పెట్టి టన్నుల ధాన్యాన్ని 1524 మంది రైతులు నుంచి కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడిస్తున్నాయి కాగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోయిన ప్రారంభించినట్లు కొన్ని మండలాల్లోని క్షేత్రస్థాయి అధికారులు సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. జిల్లాలో ఇప్పటివరకు 18470 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేస్తే రైతులకు సుమారుగా 42 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లింపులు జరగాల్సి ఉంది. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కేవలం 62 మంది రైతుల గాను 793 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన సుమారుగా ఒక కోటి 84 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 369 కొనుగోలు కేంద్రాల్లో 234 కొనుగోలు కేంద్రాలను పిఎ సిఎస్ సారధ్యంలో, 122 కొనుగోలు కేంద్రాలను ఐకెపి సారధ్యంలో, 13 కొనుగోలు కేంద్రాలు ఎఫ్ పి ఓ కేంద్రాల సారాధ్యంలో ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలను మొక్కుబడిగా కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్న చేతల స్థాయిలోని సంబంధిత శాఖ అధికారులపై కూడా జలపించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేటికీ కొన్ని మండలాల్లో ఏ ఒక్క రైతు నుంచి గింజ తూకాలు వేసిన దాఖలాలు లేవు .ఇందులో గుండాల మండలం మొదటి వరుసలో నిలువనుంది. ఇదే పరిస్థితి జిల్లాలో మరికొన్ని మండలాల్లో నెలకొన్నట్లు సమాచారం. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అందుకు సంబంధించిన పరికరాలను కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయకపోతుండడంతో పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోయకుండా అడ్డికి పావు శేరు మధ్య దళారి వ్యాపారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొన్న సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించకపోతుండడంతో సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో 40 శాతం వరి పంట కోసినప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో తూకాలు జరగకపోతుండడంతో విసిగి వేసారిన అనేక మంది రైతులు వే బ్రిడ్జి కేంద్రాల వద్ద వ్యాపారులు ఏర్పాటుచేసిన పొనుగల కేంద్రాల్లో అమ్ముకుంటున్న సంఘటనలు జిల్లాలో అనేక ఉన్నాయి. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేస్తూ విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే సంబంధిత అధికారులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ హెచ్చరికలు జారీ చేస్తున్న దాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించే క్షేత్రస్థాయి అధికారులు కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూసిన పాపాన పోకపోతుండడంతో అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2023 24 ఖరీఫ్ పంట కాలంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,65,197 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ,2023 24 రబి పంట కాలంలో 2 లక్షల 70 వేల ఆరువందల 35 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తుండగా ప్రస్తుతం జిల్లాలో మాత్రం కొనుగోలు కేంద్రాల ప్రారంభించి 20 రోజులు గడుస్తున్న కేవలం 18 470 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఖరీదు చేసినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చేతులెత్తేసిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటే తప్ప రైతుల ధాన్యం కల్లాల నుంచి కదలలేని వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది

# సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల వివరాల సేకరణకు ఈ సర్వేను నిర్వహించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఇళ్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం కుటుంబ సర్వే ప్రారంభిస్తారు. 175 కుటుంబాలను ఒక బ్లాకు గా వర్గీకరించారు. ప్రతి పదిమంది ఏన్యుమరేటర్లకు ఒక పరిశీల కుడు ఉంటారు. ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వెంటనే అధికారులకు సమాచారాన్ని ఇవ్వడంతో పాటు ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే టీచర్లు మధ్యాహ్న భోజనం తర్వాత సర్వే ప్రక్రియను ప్రారంభించారు. సర్వే ప్రక్రియ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందితోపాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు పార్ట్ టైం టీచర్లను సైతం నియమించారు. సర్వే రెండు భాగాలుగా జరుగుతుంది. మొదటి విభాగం లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. సాధారణ వివరాలు, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూమి, రిజర్వేషన్లు, రాజకీయాలు, వలసలకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. రెండో విభాగంలో కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ప్రశ్నిస్తారు. రుణాలు వ్యవసాయ అనుబంధ కార్యకలాపా లు , పశు సంపద, స్థిరాస్తి, రేషన్ కార్డు, నివాసగృహము, తాగునీరు తదితర ప్రశ్నలు అడుగుతారు. 75 ప్రశ్నలలో 56 ప్రధాన ప్రశ్నలు 19 ఉప ప్రశ్నలు ఉన్నాయి. సర్వే ప్రక్రియను సులభంగా చేసేందుకు 175 ఇళ్లను ఒక బ్లాకు గా విభజించారు. ఈ బ్లాకుల విభజన జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో జరిగింది. సర్వే నిర్వహించేవారు కేటాయించిన ఇళ్లలో సర్వే చేయాలి. ఆ తర్వాత సర్వే చేసిన స్టిక్కర్లను ఇళ్లకు అంటిస్తారు. సర్వే వివరాలను సూపర్వైజర్లు కూడా పరిశీలిస్తారు. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారు. సమాచారము ఆన్లైన్ లో నమోదు చేసే విషయంలో తప్పులు దొరలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ప్రతి జిల్లాకు అదనపు కలెక్టర్ను నోడల్ అధికారిగా ప్రభుత్వం నియమించింది. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల లోపు సమాచారాన్ని ప్రణాళిక శాఖకు పంపుతారు. సర్వే చేసేటప్పుడు ఎలాంటి ఫోటోలు పత్రాలు అవసరం లేదు. ఇంటి యజమాని ఉంటే చాలు. స్థానికంగా ఉండకుండా ఇతర ప్రాంతాలకు వెళ్తే సదరు వివరాలను కూడా నమోదు చేస్తున్నారు. వలస వెళ్లినప్పటికీ వివరాలు సేకరిస్తున్నారు. విద్యాసంబంధమైన వివరాలను కూడా తెలుసుకుంటున్నారు. విద్యార్థులు మధ్యలో చదువు మానేస్తే కారణాలను కూడా తెలుసుకుంటున్నారు. భూముల వివరాలు పట్టాదారు నెంబరు ఎన్ని ఎకరాలు భూమి ఉంది తదితర వివరాలను కూడా రైతులు ఎన్యుమరేటర్లకు తెలుపుతున్నారు. ప్రజా ప్రతినిధులను కూడా వారు నిర్వహించిన పదవుల వివరాలను సేకరిస్తున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 5 మున్సిపాలిటీలు ఉన్నాయి. 3.5 8 లక్షల ఇల్లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు.2, 603 మంది ఎన్యుమరేటర్లను నియమించారు.2,800 బ్లాకులు, 264 మంది సూపర్వైజర్లను ఏర్పాటు చేశారు. జిల్లాలో ఒక్కొక్క సర్వే సిబ్బందికి 150 నుంచి 175 ఇళ్ల జాబితాను రూపొందించి అందజేశారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో ఇళ్ల వద్ద ప్రజలు ఉండటం లేదు. అయినప్పటికీ రెండు మూడు సార్లు సర్వే సిబ్బంది తిరిగి వివరాలను సేకరించాలని అధికారులు ఆదేశించారు. దీంతో వారు కూడా వివరాలను సేకరిస్తున్నారు. ప్రజలకు సర్వేపై అవగాహన పెంపొందిస్తున్నారు. సర్వే ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. ఈ సర్వే తో సమగ్ర సమాచారం కుటుంబాలకు సంబంధించి వస్తుంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

# విద్యా వ్యవస్థపై కలెక్టర్ నిఘా పెట్టాలి

**చింతపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**

నిత్యం వివాదాల సుడిగుండంగా చింతపల్లి మండల విద్యాశాఖ వ్యవస్థ కొనసాగుతున్నట్లు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది... వివరాలు కెళ్తే చనిపోయిన ఉపాధ్యాయునికే బదిలీలో పదోన్నతిని కల్పిస్తూ అడ్డంగా బుక్ అయి జిల్లా విద్యాశాఖ ని కుదిపేసిన సంఘటన, అక్రమ డిప్యూటేషన్లపై పలు పిర్యాదులతో లోకయుక్తలో విచారణ జరుగుతున్న జిల్లా విద్యా శాఖ అధికారి లో చలనం లేకపోవడం గత ఆరు సంవత్సరాలుగా ఒకే జిల్లాలో తిష్ట వేసుకొని కూర్చొని విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెల్వలపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల మోలిక సదుపాయాల కల్పన నిమిత్తం స్థానికులు ముందుకు వచ్చి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఉపాధ్యాయులు ఇలా విధుల్లోకి వస్తూ అలా వెళుతుండడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తు ఏకంగా బడికి తాళం వేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినా విద్యాశాఖ అధికారుల్లో ఏమాత్రం చలనం కనిపించడం లేదు. నెల్వలపల్లి పాఠశాల పరిస్థితి మరికొన్ని పాఠశాలలలో స్పష్టంగా కనిపిస్తుంది. ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల స్కీం కింద నిధులు కేటాయిస్తూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో ప్రభుత్వ ఆశయం గాడి తప్పుతున్నట్లవుతుంది. ఇప్పటికైనా పాఠశాల బలోపేతం చేసేందుకు దాతలు ముందుకు కోస్తున్న ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్న విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుతుందని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి..నెల్వలపల్లి ప్రాథమికొన్నత పాఠశాలకు డీఎస్సీ 20 24 నియామకాలలో భాగంగా పాఠశాల కు ప్రభుత్వం ఎస్జిటి టీచర్ ను కేటాయించింది..ఎటువంటి ఉత్తర్వులు లేకుండా టీచర్ న్ను పోలేపల్లి రాంనగర్ ప్రాథమిక పాఠశాల కు పంపడం జరిగింది . మా స్కూల్ టీచర్ ను మా పాఠశాలకే పంపాలని స్కూల్ కి తాళం వేసి గ్రామస్థులు నిరసన తెలిపిన అధికారులలో స్పందన లేదన్నారు..చింతపల్లి మండలంలో విద్యా వ్యవస్థలో అక్రమ డిప్యూటేషన్లపై కలెక్టర్ నిఘా పెట్టాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు...అక్రమ డిప్యూటేషన్ పై లోకాయుక్త లో ఫిర్యాదు... చింతపల్లి మండలం నెల్వలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల టీచర్ అక్రమ పని సర్దుబాటుపై తెలంగాణ లోకాయుక్త లో ఫిర్యాదు చేసినట్టుగా గ్రామస్తులు బుధవారం తెలిపారు. ఎటువంటి ఉత్తర్వులు లేకుండా టీచర్ను పోలేపల్లి రామ్ నగర్ పాఠశాలకు ఎలా పంపుతారని పలుమార్లు అధికార్లను అడిగినా స్పందన లేదని, మండల స్థాయి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా అధికార్లు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.జిల్లా విద్యా శాఖాధికారి పై ,అక్రమ పని సర్దుబాటుపై వెళ్లిన టీచర్ పై ఉత్తర్వులు లేకుండా టీచర్ను జాయిన్ చేసుకున్న పోలేపల్లి రామ్ నగర్ పాఠశాల హెడ్మాస్టర్ పై ఫిర్యాదు చేసినట్టుగా గ్రామస్తులు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే అని చెప్పారు.ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో గొడ్డటి మధు, పొలగోని వినోద్, గజ్జల వెంకట్ రెడ్డి, నల్లగాసు వెంకటయ్య, తుల్ల రామకృష్ణ, నక్క లక్ష్మయ్య, మాడేం శ్రీను తదితరులు ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే జిల్లా విద్యా శాఖ అధికారిపై కలెక్టర్ ఏ మేరకు కొరడా ఝుళిపిస్తారో వేచి చూడాలి.

# కలెక్టర్ త్రిపాఠి సుడిగాలి పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

నివసిస్తున్నవారిని ప్రత్యేక కుటుంబం కింద పరిగణించాలన్నారు.ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఉన్నవారు సర్వేకు వస్తారని వారికి మాత్రమే వివరాలు తెలపాలని ప్రజలకు చెప్పారు.అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలను సరిగ్గా నిర్వహించాలని లేని ఎడల కమీషన్ కట్ చేయడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు.రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చిన అనంతరం 17 శాతం తేమ ఉన్నట్లయితే మిల్లుకు పంపించాలని ,తేమ శాతం తక్కువగా ఉంటే ఆరబెట్టాలని అన్నారు.వర్షం వచ్చే సూచనలు ఉంటే పక్కనే ఉన్న గోదాంకు తరలించాలని సూచించారు.ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అవగాహన కలిగించారు.అదేవిదంగా మండల కేంద్రంలో ఉన్న కార్తికేయ కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఒక్క శాతం తేమ ఉన్నా పత్తి కొనుగోలు చేయడంలేదని,కొనుగోలు కేంద్రంలోనే ఉంటే వర్షానికి తడిసిపోతుందని రైతులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రైతులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు.సరైన తేమ ఉంటే వెంటనే కొనుగోలు చేయాలని సిసిఐ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

: సిపిఎం జిల్లా కార్యదర్శి జహాంగీర్

**చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త** గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. చౌటుప్పల్ సిపిఎం మండల 8వ మహాసభ బుధవారం నేలపట్ల గ్రామంలోని రాయల్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టోలో పొందుపర్చిన హామీలను విస్మరించిందన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. మూసీ నది వెంట సిఎం పాదాయత్ర చేయడమే కాకుండా మూసీ కాలుష్యంతో ఇబ ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకోవాలన్నారు. గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, వాటిని సత్వరం బాగుచేయాలన్నారు. పరిశ్రమల కాలుష్యం మూలంగా గ్రామాల్లోని ప్రజలు వింత రోగాల భారిన పడుతున్నారని, పరిశ్రమల కాలుష్యంను




అరికట్టాలన్నారు. ఈ మహాసభల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, కొండమడుగు నర్సింహా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, బండారు నర్సింహా, బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు రాగీరు కిష్టయ్య, గుండెబోయిన సబిత, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య, చీరిక అలివేలు, బత్తుల శంకర్, కృష్ణ, శివకుమార్, బద్దం అంజయ్య, కొండె శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, జక్కిడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*చిలుకూరు, నవంబర్ 6 ప్రభాతవార్త :*



మండలంలోని కొండాపూరం గ్రామానికి చెందిన యరమళ్ల నాగరాజు వయస్సు(33) స,,లుఎస్సీ ( మాల ) వృత్తి కూలీ వృత్తిలో బాగంగా పనిచేస్తూ ప్రమాదపు చాతు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూరం గ్రామంతో పాటు వివిద గ్రామాలలో పండుగలకు పంక్షన్లకు మైక్ చెట్ట్‌లను ఏర్పాట్ చేసి జీవనం కొనసాగిస్తున్నాడు. ఆ క్రమంలో నాగుల చవితి పండుగ సందర్భంగా నాగమ్మ గుడి వద్ద మైక్ సేట్‌ట్‌ను కిరాయికి పెట్టగా మరళా మైక్ విపె ్ప సమయంలో విద్యుత్ షాక్‌కు గురైనట్లు తెలిపారు.కోదాడ ప్రభుత్వ హస్పటల్‌కు తరలించడంతో అప్పటికే మృతి చెందినట్లు వైదులు తెలిపారు. మృతుని బార్య సరిత ఇచ్చిన పిర్యాద్ మేరకు కేస్ నమోద్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

# ఎస్సెస్సీ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చాలి : డిఇఓ సత్యనారాయణ

*చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త*



రానున్న ఎస్సెస్సీ వార్షిక ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు ప్రభుత్వ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. తూప్రాన్‌పేట, అసోనిగూడెం, ఎస్.లింగోటం కొయ్యలగూడెం పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల పఠన అభ్యాసన ప్రక్రియను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించి ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరీక్షల కార్యదర్శి పాండునాయక్, ఎంఈఓ గురువారావు, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# దండుమల్కాపురంలో దివీస్ సహకారంతో బోరు మోటార్లు ఏర్పాటు

*చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో రూ.10.29 లక్షలతో ఏర్పాటు చేసిన రెండు బోర్లు, మోటార్లు, పైప్‌లైన్‌ను గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు దివీస్ యాజమాన్యం అందించిన తోడ్పాటు అభినందనీయమన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన దివీస్ యాజమాన్యంకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, రాజు, దివీస్ అధికారులు బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.




# పిడిఎస్ బియ్యం పట్టివేత

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. బడవత్ సురేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రామ్ రెడ్డి పట్టుకొని స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సురేష్ ను విచారించగా కూసుమంచి మండలం రాజాపేట లో మరో వ్యక్తి ఇంట్లో 32 బ్యాగులు రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిపారు అన్నారు. బియ్యా న్ని స్వాధీన పరుచుకొని విచారిస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

# అంబుజా సిమెంట్ కంపెనీకి అనుమతులు ఇవ్వద్దు :

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట, నవంబరు5 ప్రభాతవార్త** మండల శివారులో ఏర్పాటు చేయనున్న అంబుజా సిమెంట్ కంపెనీకి అనుమతులు ఇవ్వద్దని నకిరేకల్ మాజి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.బుదవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబుజా అదాని సిమెంట్ పరిశ్రమ ఈ ప్రాంతంలో పెడితే ఇక్కడ వర్తక వ్యాపారులు కులవృత్తిదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటారని అలాగే ఈ నెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి మూసి సుందరీకరణ పరిశీలనలో భాగంగా వలిగొండలోని సంగెం గ్రామానికి వస్తున్నారని దీంతో పాటుగా 10 కిలోమీటర్ల దూరాన ఉన్న అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమను పరిశీలించి అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రదాన కార్యదర్శి సోషబోయిన మల్లేశం,మాజి ఎంపిపి నిళ్ళ దయాకర్,మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్లు బందెల రాములు,కంభంపాటి శ్రీనివాస్,రైతు సమన్వయ సమితి మాజి అద్యక్షులు బొక్క మాధవరెడ్డి, మాజి ఎంపిటిసిలు వేమవరం సుధీర్‌బాబు,సాల్వేరు అశోక్,పున్న వెంకటేశం,ఎండి ఆమీర్,నాయకులు కన్నెబోయిన బలరాం,బద్దుల రమేష్,బత్తుల ఎంకన్న,ఎస్‌కే చాంద్, కూనూరు ముత్తయ్య,జాడ సంతోష్,మిర్యాల మల్లేశం,లవణం రాము,రామిని లక్ష్మణ్,బొడ్డు అల్లయ్య,ఎండి ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

: బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్

*చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి ఓబిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు గందమళ్ల ఆనంద్ అన్నారు. బుధవారం పట్టణంలో ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోడీ చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజా ఆదరణ మరింత పెరిగిందన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రమేష్, రామనగోని శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, దాసోజు భిక్షమాచారి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, ఉప్పు ఆంజనేయులు, ఓబిసి మోర్చా మున్సిపల్ అధ్యక్షులు కానుగు వెంకటేశం, కాయితి ముత్యాలు, మారగోని గణేష్, గోశిక పురుషోత్తం , బాతరాజు లింగస్వామి, ఇటికాల దామోదర్‌రెడ్డి తదితరులున్నారు.

# ఇంటింటి కుల గణన సర్వేకు సహకరించాలి : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల, సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బుధవారం పట్టణంలో చేపట్టిన కుల గణన ఇంటింటి సర్వేలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వం

**చిట్యాల, నవంబర్ 6** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం స్థానిక కృష్ణ కాటన్ మిల్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మకుండా తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అధిక ధరను పొందాలని సూచించారు. కంచర్ల కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నర్రా మోహన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, దుబ్బాక అమరేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఢిల్లీ సత్తయ్య, గుత్తా సతీష్ రెడ్డి, కళ్లెం నరసింహ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

*మునగాల నవంబర్ 6 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభ బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లూరు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆట్టాసంగా ప్రారంభించిన ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడమే తప్ప ధాన్యం కొనుగోలను ప్రారంభించలేదని ఇప్పటికే రైతులు పండించిన పంట చేతికి వచ్చిన పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని సెంటర్లలో ధాన్యం ఆరబోసి ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సన్న వడ్ల కు మాత్రమే వస్తానని చెప్పటం సరైనది కాదని అన్ని రకాల వడ్లకు ధాన్యముకు ప్రకటించిన విధంగానే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అమ్ముతున్నారనిఅన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చారు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచారని కార్మికుల పై పని భారం పెంచేందుకు పెంచు తున్నారని అన్నారు.భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, ఎస్కే సైదా, జె విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, స్టాలిన్ రెడ్డి, బోళ్ల కృష్ణారెడ్డి,వెంకట కోటమ్మ, వెంకటాద్రి, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గురవయ్య, అనంతరం గ్రామ కన్వీనర్ సురభి వెంకటనారాయణ నూతన గ్రామ శాఖ కార్యదర్శిలుగా కాసాని ముత్తయ్య, మండవ శాంతి, పడిసిరి నరసింహారావు, వెంకట కోటమ్మ. ఎన్నుకోవడం కోడం జరిగినది.



# న్యాయవాదులజిల్లా మహాసభలను జయప్రదం చేయాలి


*కోదాడ, నవంబర్ 6, ప్రభాతవా ర్త*



సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. బుధ వారం స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కె. మూర్తి ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభలో నూతనంగా వచ్చిన చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించడంతోపాటు న్యాయవాద వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బాధ్యులు బొమ్మగాని శ్రీనివాస్, కోదాడ బాధ్యులు గట్ల నరసింహా రావు,మురళి, రమేష్, రాజారామ్, శ్రీధర్ పాలేటి నాగేశ్వరరావు అబ్దుల్ రహీం ఈదుల కృష్ణయ్య రంజాన్ పాషా చలం, మంద వెంకటేశ్వర్లు, రంగారావు,సీతారామరాజు, మల్లికార్జున్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇప్పించాలంటూ లబ్ధిదారుల ఆందోళన

**కోదాడ, నవంబర్ 6, ప్రభాతవార్త:** పట్టణంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, అర్హులైన లబ్ధిదారులకు అందించాలంటూ ఆర్డిఒ కార్యాలయం ముందు డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు బుధవారం నిరసన చేపట్టి, డిఎకెకి వినతి పత్రం అందజేసారు. గత ప్రభుత్వం డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి అర్హులైన లబ్ధిదారులందరికీ, ఇళ్ళ పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బెజవాడ శ్రావణ్ 20వ వార్డు కౌన్సిలర్ బెజవాడ శిరీషలు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, పేద ప్రజలకు అందజేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కిరాయి ఇళ్లలో ఉండలేక, డబ్బులు కట్టలేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేయకపోతే పట్టణంలో మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కంటింజెంట్ లీడర్ గా ఎంపికైన లెక్చరర్

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాతవార్త.*



శ్రీమతి కొల్లులక్ష్మీనరసమ్మ (కె.ఎల్.ఎన్) ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షేక్.జాన్ పాషా ఈ నెల 12 నుండి 21వ తేదీ వరకు కే.బి.సీ నార్త్ మహారాష్ట్ర యునివర్సిటీ, జలగాం లో జరగబోయే ఎన్.ఎస్.ఎస్ ప్రీ రిపబ్లిక్ డే క్యాంపు 2024 కు మహాత్మా గాంధీ యూనివర్సిటీ,నల్గొండ తరపున తెలంగాణ రాష్ట్రం నుండి కంటిజెంట్ లీడర్ గా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ గారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నడిగూడెం కళాశాల నుండి తెలంగాణ రాష్ట్రం తరపున ఎంపికవ్వడం పట్ల ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్ జాన్ పాషాను అభినందించారు.

# 108 అంబులెన్స్ లో ప్రసవం

*మునగాల నవంబర్ 6 ప్రభాతవార్త*



108 అంబులెన్స్ లో ప్రసవం జరిగి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది వారు తెలిపిన వివరాల ప్రకారంసూర్యాపేట జిల్లా మునగాల మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన నందిపాటి అఖిల భర్త పేరు సురేష్ 22 సంవత్సరాలు.రాత్రి సమయం లో పురిటి నొప్పులు ఎక్కువ అవ్వటం తో..108 కి సమాచారం అందించగా..108 నడిగూడెం అంబులెన్స్ హుటా హుటిన మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామానికి చేరుకొని పేషెంట్ ని తీసుకుపోతుండగా మార్గమధ్యంలో పురుటి నొప్పులు ఎక్కువ అవడంతో అంబులెన్స్ పక్కకు ఆపి మెడికల్ టెక్నీషియన్ అంజయ్య. పైలెట్ కాంతారావు సాధారణ కాన్పు నిర్వహించారు.అఖిల ఆడ బిడ్డకు. జన్మనిచ్చింది. సూర్యాపేట జిల్లా హాస్పిటల్ తరలించారు

# అయ్యప్ప భక్తుల అభిషేకం

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని రామాపురంలో తిప్పిరెడ్డి హనుమారెడ్డి స్వగృహం లోఅయ్యప్ప భక్తుల అభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కోనందల రాధాకృష్ణ నాయర్ , శ్రీనివాస రామానుజ దాస, అయ్యప్ప భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము గురు స్వామి హనుమారెడ్డి స్వాములకు సద్ది ఏర్పాటు చేశారు. , ఇద్దాశీనివాస్ రెడ్డి స్వామి ,పవన్ స్వామి,మల్లయ్య స్వామి , మునగ నాగరాజు స్వామి,, అప్పిరెడ్డి స్వామి,తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా పూజ పూజలు నిర్వహించారు. అనంతరము గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న స్థలంలో అగ్నిగుండం ఏర్పాటు చేశారు. మణికంఠ భజన బృందం లక్ష్మణ గురుస్వామి చే భజన కార్యక్రమం నిర్వహించారు.

## కోదాడ వార్త



# ఆకాశ దీపోత్సవం

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాతవార్త*

కార్తిక మాసంలో భాగంగా మండలంలోని పలు దేవాలయాల్లో ఆకాశ దీపోత్సవం కార్యక్రమం బుధవారం ఘనంగా భక్తి నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించి దీపాలను వెలిగించారు. నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి, రత్నవరం, వేణుగోపాలపురం, సిరిపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయాల్లో ఆకాశ దీపోత్సవం చేపట్టారు. కార్తీక మాసం కావడంతో దీపాలను వెలిగించుకుని ప్రత్యేక పూజలు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవుతున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

# ఎన్యుమా రేటర్ల కు అవగాహన

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాతవార్త*



సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యుమారెటర్ల కు నడిగూడెం గ్రామ పంచాయతీ నందు మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్ బుధవారం అవగాహన కల్పించారు. సర్వేపై సందేహాలు ఉంటే పై అధికారులకు తెలియజేసి పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ఎన్యుమారెటర్లు చేస్తున్న కుటుంబాల వివరాలను పరిశీలించారు. సమగ్ర సమాచారాన్ని ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరి త ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎన్యుమా రెటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పల్లెటి లక్ష్మణ్ మాదిగ

*మునగాల నవంబర్ 6 ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ గా పల్లెటి లక్ష్మణ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర సదస్సు హైదరాబాద్ సుప్రభాత హోటల్లో ఈనెల 5న ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సదస్సులో సూర్యాపేట జిల్లాకు చెందిన పల్లెటి లక్ష్మణ్ ను మాదిగను రాష్ట్ర కమిటీ లోకి తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యవర్గంలోకి నూతనంగా యువ నాయకత్వాన్ని తీసుకొని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు 30 సంవత్సరాలు దండోరా ఉద్యమం లో యువకులు భుజాన వేసుకొని జాతి కోసం జాతి హక్కుల కోసం ఉద్యమం చేశారని పేర్కొన్నారు . అనంతరం పల్లెటి లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు రాష్ట్ర పొలిటి బ్యూరో కోర్ కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు మాదిగల హక్కుల కై వారి యొక్క సంక్షేమానికి సంఘం ఏ పిలుపునిచ్చిన ముందుంటానని పేర్కొనడం జరిగింది.



# బంగారిగడ్డ పత్తి మిల్లు వద్ద పత్తిని కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

తేమశాతం , 8. నుండి 12 శాతం వరకు ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తాం

దళారుల వైపు మొగ్గు చూపుతున్న పత్తి రైతులు

చండూరు రూరల్ ప్రభాతవార్త.



....... చండూరు మండలంలో గల బంగారుగడ్డ గ్రామంలోని మంజిత్ ఫైబర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పత్తి మిల్లు వద్ద సిసిఐ అధికారి నిమ్ జె. మాట్లాడుతూ పత్తి తేమశాతం 8 నుండి 12 శాతం వరకే ఉంటేనే కొనుగోలు చేస్తాం , 12 శాతం పైన ఎంత వచ్చిన మేము కొనుగోలు చేయమని , అన్నారు , సిసిఐ అధికారి తీరుతో రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది , . ఒక దిక్కు ప్రభుత్వం పత్తి రైతులకు న్యాయం చేయాలంటూ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఆరు గాలం కష్టపడి పండించిన పత్తి రైతు సీసీఐ కేంద్రం వరకు పత్తిని కొనుగోలు తీసుకొచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు పత్తి మిల్లు ఉండి , పత్తి విక్రయించకుండా ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు , రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రం , రెండో రోజునే పత్తి వాహనాలను తేమశాతం ఎక్కువగా ఉంటుందని ఈ పత్తిని మేము కొనుగోలు చేయమంటూ, పత్తిని ఎండబెట్టుకొని తీసుకురావాలని , రైతులకు సూచించారు. మేము తేమశాతం ఎక్కువగా ఉన్న పత్తి తీసుకోమంటూ మీరు వెళ్లిపోవాలంటూ రైతులను అక్కడ నుండి ఇంటికి పంపిస్తున్నారు. మాకు ప్రభుత్వం 12 శాతం వరకు ఉంటేనే కొనుగోలు చేయమని ప్రభుత్వం సూచించిందని సీసీ అధికారులు తెలుపుతున్నారు , రైతులు చేసేది ఏమీ లేక దిక్కు తోచని స్థితిలో ఉండి పత్తి మిల్లు వద్దనే ధర్నాకు దిగారు, తేమ ఎక్కువగా ఉంటే తక్కువ ధరకే మీరు పత్తిని కనుగొని సిసిఐ అధికారులను రైతులు వేడుకున్న , అధికారులు స్పందించడం లేదు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బంగారుగడ్డ గ్రామంలో గల సీసీఐ కేంద్రానికి వచ్చి పత్తిని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు పెద్ద ఎత్తున కోరుతున్నారు.

# స్వచ్ఛందంగా ప్రజలు బిజెపి సభ్యత్వం తీసుకుంటున్నారు

ప్రభాతవార్త , చిట్యాల, నవంబర్ 6



ప్రజలు స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని ఆ పార్టీ ఓబిసి మోర్చా అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ అన్నారు. బుధవారం జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, చిట్యాల మండలం సభ్యత్వ ఇన్చార్జ్ మాసా శ్రీనివాసులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్రంలో గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోదీ పరిపాలన బాగుందని దేశ రక్షణలో గాని ఆర్థికంగాలో గాని నరేంద్ర మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదు చేయించుకుంటున్నారని తెలిపారు . రాష్ట్రంలో 30 లక్షల పైచిలుకు సభ్యత్వాలు నమోదు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత ప్రముఖ కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేష్, బిజెపి మత్స్య సెల్ స్టేట్ కో కన్వీనర్ రమణ ముదిరాజ్ , చిట్యాల మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు గుంటోజు నాగాచారి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహా లింగం, చిట్యాల పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి జయారపు రామకృష్ణ, బీజేవైఎం జిల్లాకార్యదర్శి పున్న విష్ణు, రామకృష్ణ, సాగర్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు పాటించాలి

సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 06



సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని సీనియర్ సిటిజెన్ మరియు రిటైర్ ఉద్యోగులకు డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ మరియు ఇంపర్సులేషన్ వంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ డియస్పి లక్ష్మి నారాయణ. ఈ సైబర్ నేరాలు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్ల అనేక అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగురుకత దివాస్ పేరుతో మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు "జాగరూక్ సీనియర్ సిటిజెన్" కార్యక్రమం పేరుతో సైబర్ క్రైమ్ డియస్పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డియస్పి మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అని, సైబర్ నేరాలకు అనేక మంది గురి అవుతున్నరు. సైబర్ నేరగాళ్ల మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ప్రభుత్వ స్కీమ్స్, నకిలీ కరెంట్ బిల్, ఆన్లైన్ లో కొరియర్, లోన్ యాప్ మరియు వివిధ రకాల్ల ఫైల్స్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా చేస్తున్నారన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో గుర్తు తెలియని, కొత్త ఫోన్ నెంబర్ ల నుండి పరిచిత వ్యక్తి వీడియో కాల్ చేసి, వీడియో రికార్డు చేసి బెదిరించడం, పోలీసు అధికారులం, కస్టమ్స్ అధికారులం అని కాల్స్ వస్తే భయపడవద్దని, ఏ పోలీసు అధికారి వీడియో కాల్ చేయరని గుర్తించాలన్నారు.సోషల్ మీడియాలో ఏదైనా కొత్త లింక్ ఓపెన్ చేసే ముందు ఒకటికి, రెండు సార్లు చెక్ చేసుకోవాలని, కొరియర్, పార్సిల్ పేరుతో వచ్చిన కాల్స్ కు భీగిశి చెప్పారాదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు సైబర్ నేరగాళ్ల మారువేషంలో పొంచి ఉంటారాని గుర్తించాలన్నారు. సైబర్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని, విదిలిశి పోర్టల్ నందు లాగిన్ అయి ఫిర్యాదు నమోదు చేయాలన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించిన అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 6

బుధవారం నకిరేకల్



మండలం తాటికల్, చీమల గడ్డ, కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో తేమ శాతాన్ని,సౌకర్యాలను ఆయన పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, కొనుగోలు చేసిన ధాన్యం,ట్యాబ్ ఎంట్రీ ,చెల్లింపుల వివరాలను, అదేవిధంగా ధాన్యం తేమ, లారీలు, హమాలీ తదితర వివరాలన్నింటినీ కేంద్ర నిర్వాహకులతో అడిగి తెలుసు కున్నారు. 17 శాతం తేమతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కాగా తాటికల్ కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు 149 మంది రైతులు ధాన్యం తీసుకురాగా, 105 మంది రైతుల ధాన్యాన్ని తూకం చేయగా,33 మంది రైతుల ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశామని, ఇక్కడ 17 లారీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇనుపాముల ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు 135 మంది రైతులు ధాన్యం తీసుకురాగా , 56 మంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు, 25 మంది రైతుల ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసినట్లు తెలిపారు. ధాన్యం అమ్మిన 8 మంది రైతులకు డబ్బులను చెల్లింపులు చేయడం జరిగిందని,ఈ కేంద్రంలో 12 లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చీమల గడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రంలో 201 మంది రైతులు ధాన్యం తీసుకురాగా ,126 మంది రైతుల ధాన్యాన్ని తూకం వేయడం జరిగిందని , 73 మంది ధాన్యం అమ్మిన రైతుల వివరాలను టాబ్ లో నమోదు చేశామని, 21 మంది రైతులకు చెల్లింపులు సైతం చేయడం జరిగిందని ,ఈ కేంద్రంలో 28 లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు , పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సీఈఓ జగన్మోహన్ రెడ్డి పి ఏ సి ఎస్ ఇంచార్జ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ రూరల్ మండలానికి ప్రత్యేక తహసిల్దార్ కార్యాలయంను ఏర్పాటు చేయాలి

నల్లగొండ నవంబర్ 6 ప్రభాత వార్త

నల్లగొండ రూరల్ మండలానికి ప్రత్యేక తహసిల్దార్ కార్యాలయమును వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు . బుధవారం స్థానిక పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్లో సీపీఐఎం నల్లగొండ మండల ఎనిమిదో మహా సభలు జరిగాయి. ఈ మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ నాయకులు కుడతల భూపాల్ గారి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్లను ప్రోత్సహిస్తుంది తప్ప పేద ప్రజలను హక్కులను చేర్చుకొని ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. ఆదని అంబానీలకు అండదండలుగా ఉంటూ పేద ప్రజలపై పని భారం మోపు తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రోత్సహిస్తున్నారని దానిని వ్యతిరేకంగా ప్రజల ఉద్యమించాలని అన్నారు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలని వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాన్ని కేటాయించి ఇండ్లు నిర్మించడం కోసం బడ్జెట్ ని రూపొందించాలని రేషన్ కార్డు లేని నిరుపేద కుటుంబాలకు వెంటనే రేషన్ కార్డులను ఇవ్వాలని ఇప్పటికే నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని ఇంత ముందుకు ఎంపిక చేసిన అర్హులకు వెంటనే ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో వ్యవసాయం మీద ఆధారపడి అనేక రైతులు ఆధారపడి ఉన్నారని వెంటనే సాగునీటి పంటకాలను తొవ్వి ప్రతి ఎకరానికి నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాలుగా చేసినటువంటి కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమం ప్రకటించి ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేయాలని అన్నారు.ఈ మహాసభ కొండ అనురాధ దొండ కృష్ణారెడ్డి నలపరాజు సైదులు అధ్యక్ష వహించగా అతిథులుగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, మండల కార్యదర్శి నలపరా సైదులు, మండల కమిటీ సభ్యులు జిల్లా అంజయ్య, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, బొల్లు రవీందర్, కట్ట అంజయ్య, మల్లె పోయిన లింగస్వామి, బొల్లోజు పార్వతమ్మ,వెంకటమ్మ, యాదగిరి, అంజయ్య, గోపాలు జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

### ..రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తిరుమలగిరి(సాగర్),6నవంబర్,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రకటించిందన్నారు. మిల్లర్లు కోతలు పెట్టకుండా వారితో మాట్లాడాలని రైతులు,మార్కెట్ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. మిల్లర్లతో ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపిఎం నరసింహ మాట్లాడుతూ గతంలో ఈ సెంటర్‌లో దొడ్డురకం ధాన్యం మాత్రమే కొనుగోలుకు పర్మిషన్ ఉందని, ఇప్పుడు దొడ్డు రకంతోపాటు సన్నరకం ధాన్యం కొనుగోలుకు ఒకటి రెండు రోజుల్లో పర్మిషన్ వస్తుందని ఈ సంటర్ కు తీసుకువచ్చి విక్రయించుకోవచ్చని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన



కార్యదర్శి గడ్డం సాగర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్,ఉపాధ్యక్షులు లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి, డైరెక్టర్ పాండు నాయక్, రాములు నాయక్,మంగమ్మ, మండల నాయకులు శాగం రాఘవరెడ్డి,శౌరి నాయక్,హచ్చు నాయక్,నగేష్ నాయక్, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, హరినాయక్, శ్రీధర్‌రెడ్డి, బొమ్ము సాయి, పాండురంగా, రాజు సూరి, నాగనాయక్, శంకర్‌నాయక్, కృష్ణ,రాజోలు, మోతి ,సర్దార్, నరేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.




## వాహనాల వేలంపాటలో పేరు నమోదు చేసుకోవాలి

*మర్రిగూడ,6నవంబర్,ప్రభాతవార్త:*

జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో నాంపల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో నేడు నిర్వహించే ద్విచక్రవాహనం వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా 3వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని సంబందిత ఎక్సైజ్ సిఐ సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వారు నేడు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో డిపాజిట్ చెల్లించి పేరు ముందుగా చెల్లించుకోవాలని తెలిపారు.వేలంపాట అనంతరం డిపాజిట్ తిరిగి ఇవ్వబడుతుందని ఆయన పేర్కొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తాం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిసాగర్



*ప్రభాత వార్త నాగార్జునసాగర్ నంబర్ 6*

కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి మరింత కృషి చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నరు,బుధవారం నల్గొండ జిల్లా మత్స్యశాఖ నిర్వహించిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అనంతరం జిల్లా మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కృష్ణ నదిలో విడుదల చేశారు,ప్రస్తుతం రిజర్వాయర్ లో మొత్తం చేప పిల్లలు 13,లక్షల 72,000 చేపలను పంపిణీ చేశామని అన్నరు,ముఖ్యంగా కట్లనలభై శాతం,రోహు యాభై శాతం, మిరుగాల10 , విడుదల చేసినట్లు నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితా రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు నాగార్జునసాగర్ కృష్ణ నదిలో పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఉచిత చేప పిల్లల పంపిణీ వల్ల భవిష్యత్ లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలని ఆకాంక్షించారు,ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తిగా స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు నాగార్జునసాగర్ మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందుబాటులో ఉండాలని ఆమె కోరారు చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులకు తెలియపరచాలన్నారు, పంపిణీలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు,ఈ సందర్భంగా అధ్యక్షులు రమణ ఎమ్మెల్యే జైవీర రెడ్డికి సాలువాతో ఘనంగా సన్మానించారు,ఎమ్మెల్యే జైవీర రెడ్డి చొరవతో నాగార్జునసాగర్ కృష్ణా నదిలో ప్రస్తుతం కంటే ఇంకా ఎక్కువ చేప పిల్లలను నదిలో విడుదల చేసేందుకు నాగార్జునసాగర్ మత్స్యకారులకు తన వంతు సహకారం అందించాలని, కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, అనుముల వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ శేఖర్ రెడ్డి,ఎస్పీఎఫ్ ఎస్సై రఘుబాబు,జిల్లా మత్స్యశాఖ సూపరిండెంట్ శ్రీను, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ కిషోర్,రఘురామ్,రాజేష్, నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతంపేట దుస్థితి మారేది ఎప్పుడో


*మర్రిగూడ,6నవంబర్,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామం రోడునడ దుస్థితి మారేది ఎప్పుడో అంటూ గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు.గ్రామ పంచా యతీ మొదలుకొని ఆ గ్రామం నడిబొడ్డు గుండా చివరిదాకా ,గుంటలు, మెట్టలు. చినుకుపడితే చిత్తడి గంతల్లో నీరు నిల్వ,కనీసం పాదచారులు నడవలేని దుస్థితి అంతంపేట గ్రామం రోడ్డు పరిస్థితి. వాహన చోదకులు ఆ గ్రామం గుండా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కరోజు కాదు,నెలులు , సంవత్సరాల తరబడి ఇదే దురవస్థ.ఈ రోడ్డును బాగు చేయడానికి గత ప్రభుత్వం విఫలమైనప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా బాగుపడుతుందేమోనని అంతంపేట గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలిః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 6ః*



రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం రామడుగు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో సన్నరకం దాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా దాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాకునూరి నారాయణగౌడ్, ఏవో సరిత, ఏపీఎం కళావతి, నిమ్మల లక్ష్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, వెంపటి శ్రీను, కొంగి రమణయ్య,, మార్కెట్ డైరెక్టర్లు, గజ్జల రఘుపతిరెడ్డి, గౌస్‌బాబా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

*మర్రిగూడ,6నవంబర్,ప్రభాతవార్త:*




కార్మిక రైతాంగ హక్కుల కోసం అసమాన త్యాగాలు చేసిన సిపిఐ నూరవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం మర్రిగూడ మండల సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు,దోపిడిలేని సమాజంకోసం కార్మిక కర్షక రాజ్యం కోసం పోరాటం చేస్తున్న సిపిఐ సుదీర్ఘ ప్రయాణం చేస్తుందనిఅన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజలపై భారాలు మోపుతూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి నిర్భంధాలతో పరిపాలన సాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కులగణన చేయడం హర్షించదగ్గ విషయమని సామాజిక ఆర్థిక వెనుకబడిన వర్గాల గణాంకాలు డేటాను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ముఖ్యంగా రైతుబంధు,రుణమాఫీ ,ఆసరా పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి రఘుమయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి,సహాయకార్యదర్శి సురేష్, మండల పార్టీ నాయకులు బూడిద శేఖర్, నిరంజన్, గిరి ,బాలకిషన్, మహేందర్, వెంట్రాం, నరసింహ,అంజయ్య, పొట్ట గిరి, తదితరులు పాల్గొన్నారు.

## నెంబరింగ్‌తో కుటుంబ సర్వే ప్రారంభం

*త్రిపురారం,6నవంబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, సమగ్ర కుటుం కుల గణన సర్వే బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభం అయింది. ఈ సందర్భంగా మండలంలోని 32 గ్రామ



పంచాయతీలలో గల 14,860 ఇండ్లకు సర్వే డిమాండ్ రిజిస్టర్ ఆధారిత మ్యాపుల సహకారంతో 114 ఈబిలలో చేపట్టిన సర్వే పనులు ప్రతి ఇంటికి నెంబరింగ్ ఇవ్వడంతో ప్రారంభించారు.ఈ నెల 6నుండి 8 వరకు నెంబరింగ్ ప్రక్రియ పూర్తి చేసి 9 నుండి పూర్తి స్థాయి సర్వే చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. దుగ్గేపల్లిలో సర్వే పనులను పరిశీలించిన ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి మాట్లాడుతూ సర్వేలో భాగంగా ప్రతి ఎన్యూమరేటరు విధిగా ప్రతి ఇంటిని సందర్శించి నిర్ణీత నమూనాలో సమాచారాన్ని సేకరించాలన్నారు.అందుకు ఇంటి యజమానులు గణకులకు సహకరించి పూర్తి వాస్తవాలతో సమాచారాన్ని అందించాలని అన్నారు.ఎన్యూమరేటర్ గృహ సందర్శన సమయంలో ఇంటికి తాళం వేస్తే ఆ గృహాన్ని తిరిగి సందర్శించి సమగ్ర సమాచారం సేకరించాలన్నారు. సర్వేలో సమగ్రంగా సేకరించిన సమాచారం ఆధారంతోనే ప్రభుత్వ పథకాల అమలు, సామాజిక, ఆర్థిక,విద్య, ఉద్యోగ, ఉపాధి,కుల ఆధారిత డేటా ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.సర్వే పనుల పర్యవేక్షణ సంబందిత సూపర్వైజర్లు విధిగా చూడాలన్నారు.




# పత్తి రైతులు దళారులను ఆశ్రయించొద్దు

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :** పత్తి రైతులు దళారులను ఆశ్రయించకుంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జిన్నింగ్ మిల్లులో సీసీఐ వారికి పత్తిని అమ్ముకొని మద్దతు ధర పొందాలని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని కావేరి జిన్నింగ్ మిల్లు, ఆరెగూడెం గ్రామంలోని ప్రగతి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. రైతు పండించిన పంట దళారుల పాలు కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉందని, తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే స్థానిక నాయకులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నాణ్యత పేరిట రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 5 సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. పత్తిలో తేమ శాతం 8 నుండి 12 లోపున ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు నాణ్యమైన పత్తిని తీసుకవచ్చి క్వింటాలుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర రూ.7,521 పొందాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, తహశీల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య, సీసీఐ సీపీవో కృష్ణారావు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహా, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, చిట్యాల పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, పోకల దేవదాసు, దుబ్బాక అమరెందర్ రెడ్డి, అంతటి వెంకటేష్, బండ అంజయ్య, అద్దెల లింగారెడ్డి, గోపగోని నర్సింహా, చెరుకు స్వామి గౌడ్, సామిడి మోహన్ రెడ్డి, ఎద్దులపూరి కృష్ణ, నిమ్మల విజయ్, సుర్వి లింగస్వామి, కోనేటి యాదగిరి, మేడి కృష్ణయ్య, అంతటి సత్యం, బొంతల అంజిరెడ్డి, కొంపల్లి వెంకట్ రెడ్డి, అయిలేష్, కట్టంగూరి మల్లేష్, చెరుకు సైదులు, రాములు, లక్ష్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లవెల్లంలలో వారపు సంత ప్రారంభం

*చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల గ్రామంలో తొలిసారిగా వారపు సంత (అంగడి) ను ఆగ్రామస్తులు బుధవారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆగ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మయ్య నేత, ఆదర్శ ఇన్నోవేటర్ రైతు పజ్జూరి అజయ్ కుమార్ రెడ్డిలు స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించి అంగడిని ప్రారంభించి వారు మాట్లాడారు. ప్రతి బుధవారం గ్రామంలో వారపు సంతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంతలో గొర్రెలు, మేకలు, బర్రెలు, ఆవుల క్రయవిక్రయాలతో పాటుగా కూర గాయాలు, నిత్యవసర వస్తువులు, దుస్తుల వంటి అన్ని రకాల వస్తువులు లభించేలా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు తమ పంటలను విక్రయించుకునే సౌకర్యం ఉంటుందని, ప్రజలకు సరసమైన ధరలకే కూరగాయలు, వస్తువులు లభిస్తాయన్నారు. ఈ వారపు సంతను సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# దళారులకు కొమ్ము కాస్తున్న ప్రతిపక్షాలు

## రైతులు ఆందోళణ చెందవద్దు – ఎమ్మెల్యే



**నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త** ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.బుధవారం మండలంలోని చౌడంపల్లి గ్రామంలోని వరలక్ష్మి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యంగాని పత్తిని గాని ప్రభుత్వమే సానుకూల ధృక్పధంతో కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుండగా ప్రభత్వం కొనుగోలు చేయడంలేదంటూ, ఏర్పాట్లు చేయలేదండు రైతులను బెంబేలెత్తించి దళారుల బారిన పడే విధంగా భయాందోళణలకు గురి చేస్తున్న ప్రతిపక్ష నాయకుల మాటలను నమ్మొద్దని, ప్రతి ధాన్యపు గింజను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి మిల్లులకు పంపేందుకు రైస్ మిల్లు యజమానులతో కూడా మాట్లాడినట్లు ఆయన తెలిపారు.అదే విధంగా సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని కూడా పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాటు పూర్తయ్యాయని, రైతులు ఎవరి మాటలను నమ్మకుండా దళారుల బారిన పడకుండా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ఛాయాదేవి, సీప్ కార్యదర్శి ఆర్.జానయ్య, సిపిఓ కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, పశుపతి, శంకర్, సమ్మద్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, వడ్డెగోని నరసింహ, ఇడుకుళ్ళ భిక్షమయ్య, శ్రీధర్ రెడ్డి, వరలక్ష్మి కాటన్ మిల్ల యాజమాన్యం, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్

*కేతేపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలో ఇనుపాముల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్ తనిఖీ చేయటం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో మౌళిక వసతులు, ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కేంద్రం నిర్వాహకులు నాణ్యమైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి త్వరితగతిన మిల్లులకు పంపించాలని, దిగుమతి అయిన ధాన్యం ట్రక్‌షీట్స్ వెంటనే తెచ్చుకొని బిల్స్ చేసి త్వరగా రైతులకు ఎంఎస్‌పి ధర చెల్లించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇనుపాముల గ్రామపంచాయతీలో జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న విధానం పరిశీలించారు. నిబంధనలకు లోబడి సర్వే చేయవలసినదిగా సర్వే సిబ్బందిని ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం హరీష్ కుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎంపిడివో బి. శ్రీనివాస్ రావు, ఏఓ బి పురుషోత్తం, నాయబ్ తహశీల్దార్ యంఏ సత్తార్, ఆర్ఐ హాజరు కావడం జరిగింది.

# స్టిక్కరింగ్ పూర్తి

## సర్వేకు సర్వంసిద్ధం



**నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న కులగణన కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లిలో మొత్తం 3265 ఇళ్ళకు స్టిక్కరింగ్ పూర్తి చేశామని మండల తహశిల్దార్ వెంకటేశ్వర్ రావు తెలిపారు.ఈ నెల 9 నుండి ప్రారంభం కానున్న సర్వేలో భాగంగా మొత్తం ఇళ్ళను గుర్తించడానికి ఈ స్టిక్కరింగ్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.సర్వేకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, సిబ్బందికి కూడా పూర్తి శిక్షణ ఇచ్చామని, ఎన్యుమరేటర్లకు ప్రజలకు అన్ని విధాలుగా తమ పూర్తి వివరాలను అందించి సహకరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన మాజి ఎంపిటిసి హర్షిణి

*రామన్నపేట, నవంబరు5 ప్రభాతవార్త*



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డిని కలిసిన మాజి ఎంపిటిసి వనం హర్షిణి చంద్రశేఖర్ బుదవారం హైదరాబాదులోని పెద్ద అంబర్‌పేటలో ఉన్న క్యాంప్ ఆఫీసులో కలిసారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ మెంబర్‌గా ఎన్నికైన కిరణ్ కుమార్‌రెడ్డితో మాట్లాడారు. చేనేత డిజైన్‌తో చేయించిన వారి ఫోటోతో కూడిన మగ్గం వర్క్‌ను వారికి బహుకరించారు.అతి త్వరలో చేనేత కార్మికుల సమస్యల గురించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఎంపి చామల చెప్పినట్లు వారు తెలిపారు.

# అండర్ 19 రాష్ట్రస్తాయి ఖో ఖో పోటీలకు సింగం నందిని ఎంపిక

**:మాడుగులపల్లి నవంబర్ 06 ప్రభాత వార్త :**68వ, రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ ) అండర్ 19 పోటీలకు జరిగిన సెలక్షన్స్ లో, కన్నెకల్ జిల్లా పరిషత్ పాఠశాల లో చదువుతున్న, కన్నెకల్ గ్రామానికి చెందిన సింగం నందిని. ఎంపికైనట్లు నవంబర్ 8నుంచి 10 తారీకులలో సికింద్రాబాద్ లోని వెస్లీ జూనియర్ కళాశాల జరిగే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనందున, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నన్నూరు నాగిరెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయుడు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు కార్లో,వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, శ్యాం సుందర్, మల్లయ్య, సరస్వతి, లు అభినదించారు.

## నల్లగొండ




# మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తాం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిసాగర్

*ప్రభాత వార్త .. నాగార్జునసాగర్ నంబర్ 6*

కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి మరింత కృషి చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు,బుధవారం నల్గొండ జిల్లా మత్స్యశాఖ నిర్వహించిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అనంతరం జిల్లా మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కృష్ణ నదిలో విడుదల చేశారు,ప్రస్తుతం రిజర్వాయర్ లో మొత్తం చేప పిల్లలు 13,లక్షల 72,000 చేపలను పంపిణీ చేశామని అన్నారు,ముఖ్యంగా కట్లనలబై శాతం,రోహు యాభై శాతం, మిరుగాల10 , విడుదల చేసినట్లు నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితా రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు నాగార్జునసాగర్ కృష్ణ నదిలో పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఉచిత చేప పిల్లల పంపిణీ వల్ల భవిష్యత్ లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలని ఆకాంక్షించారు,ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తిగా స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు నాగార్జునసాగర్ మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందుబాటులో ఉండాలని ఆమె కోరారు చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులకు తెలియపరచాలన్నారు, పంపిణీలో ఏదైనా సమస్యలు తలెత్తితే



వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు,ఈ సందర్భంగా అధ్యక్షులు రమణ ఎమ్మెల్యే జైవీర రెడ్డికి సాలువాతో ఘనంగా సన్మానించారు,ఎమ్మెల్యే జైవీర రెడ్డి చొరవతో నాగార్జునసాగర్ కృష్ణా నదిలో ప్రస్తుతం కంటే ఇంకా ఎక్కువ చేప పిల్లలను నదిలో విడుదల చేసేందుకు నాగార్జునసాగర్ మత్స్యకారులకు తన వంతు సహకారం అందించాలని,కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,అనుముల వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ శేఖర్ రెడ్డి,ఎస్పీఎఫ్ ఎస్సై రఘుబాబు,జిల్లా మత్స్యశాఖ సూపర్డెంట్ శ్రీను, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ కిషోర్,రఘురామ్,రాజేష్, నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీగా పెద్దయ్య యాదవ్

*కట్టంగూర్, నవంబర్ 6, ప్రభాతవార్త*

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీగా మండలంలోని పిట్టంపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కట్టబోయిన పెద్దయ్య యాదవ్ ను హైదరాబాద్ లోని టిఎన్ జిఓ భవన్ నందు జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘాన్ని ఐలోపేతం చేయడంతో పాటు, జిల్లాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర కార్య వర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను నియమించిన టిఎన్జిఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్, టిఎన్జిఓ రాష్ట్ర కార్యదర్శి ముజీబ్, మరియు తన నియామకానికి సహకరించిన తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సందిళ్ల బలరామ్, టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి, టిఎన్జిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యద ర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ కాశీమ్, మరియు జిల్లా సంఘ బాధ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఎన్నికల్లో భాగంగా జిల్లా ఉపాధ్యక్షురాలిగా మండలం లోని పామనగుండ్ల పంచాయతీ కార్య దర్శిగా పనిచేస్తున్న టి.జయసుధ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా ఇంఛార్జి మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతితోపాటు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ



ఉద్యోగులు, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీగా నూతనంగా ఎన్నికైన కట్టెబోయిన పెద్దయ్య యాదవ్ ను మరియు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలిగా నూతనంగా ఎన్ని కైన టి. జయసుధలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనం తరం ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శులు జి. శ్రీధర్ రెడ్డి, రేణుక, సురేష్, వడ్లకొండ అశోక్ గౌడ్, ఎం. వెంకటేశ్వర్లు, శేఖర్, ముశం భవాని, యామిని, టైపిస్టు వాణి, కంప్యూటర్ ఆపరేటర్లు, పబ్బు లక్ష్మణ్, పొడిచేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంజన్‌రావు మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజి ఎమ్మెల్యే


*మర్రిగూడ,6నవంబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండల కేంద్రంలో పొవనుగోటి అంజన్‌రావు(70)బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన మృతదేహానికి పలువురు శ్రద్ధాంజలి ఘటించారు.మునుగోడు మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అంజన్‌రావు మృతదేహాన్ని సందర్శించిపూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజి ఎంపిపిలు అనంతుల రాజుగౌడ్,మెండు మోహన్‌రెడ్డి, మాజి సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, కట్కూరు వెంకటేష్‌గౌడ్, రాపోలు గిరి,దంటు జగన్,బచ్చు రామకృష్ణ,రఘు,యాదయ్య, తదితరులు ఉన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

*మర్రిగూడ,6నవంబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలంలో రామిరెడ్డిపల్ల గ్రామానికి చెందిన అయితగోని లక్ష్మకు మంజూరు అయిన రూ.18,500 సిఎంఆర్‌ఎఫ్ చెక్కును నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని,ఆపద్కాలంలో అనారోగ్యంతో ఉన్నవారికి వైద్య ఖర్చులకు తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్‌రావు, దామోదర్‌రావు, యాదయ్య, హనుమంతు, లోంకయ్య, సిరిపంగి శీను,భాగ్యమ్మ, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దయ్య

*కట్టంగూర్ నవంబర్, ప్రభాతవార్త*



తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మండలంలోని పిట్టంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కట్టెబోయిన పెద్దయ్య ఎంపికయ్యారు. ఈనెల 2న హైదరాబాద్ జరిగిన పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం ఎన్నికల్లో ఆయన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పామనగుండ్ల పంచాయతీ కార్యదర్శి తేలుసూరి జయసుధ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతిలు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, శ్రీను, అశోక్,వెంకటేశ్వర్లు, సురేష్, రేణుక,భవాని, యామిని, సిబ్బంది వాణి, లక్ష్మణ్, శేఖర్ పాల్గొన్నారు.

# దుప్పట్ల పంపిణీ

*కట్టంగూర్,నవంబర్ 6, ప్రభాతవార్త*



లైన్స్ క్లబ్ ఎలైట్ నల్గొండ ఆధ్వర్యంలో కట్టంగూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థుల తల్లిదండ్రులకు దుప్పట్ల పంపిణీ చేశారు. సుమారు 5000 విలువ గల దుప్పట్లను18 మంది కి లైన్స్ క్లబ్ ఎలైట్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య విద్యార్థుల కు తల్లిదండ్రులు అందజేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*త్రిపురారం,6నవంబర్,ప్రభాతవార్త:*

త్రిపురారం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని బెజ్జికల్ ఫీడర్ పరిధిలోని 11 కెవి లైన్ మార్పిడి పనుల వల్ల గురువారం ఉదయం 11 గంటలనుండి మద్యాహ్నాం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఆడావత్ బాలు తెలిపారు.బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆ ఫీడర్ పరిధిలోని బెజ్జికల్,మర్రిగూడ గ్రామాలతోపాటు మండల కేంద్రం పరిధిలోని హైస్కూల్ బజార్‌లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు అధికారులు,సిబ్బందికి సహకరించాలని అన్నారు.

# సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

–అంకతి సత్యం

**నిడమనూరు, నవంబరు 06, ప్రభాతవార్త:** సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక, అర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కులగణన సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని అయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ మార్కెట్ చైర్మన్ ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# సైబర్ మోసాలపై సీనియర్ సిటిజన్స్ కు అవగాహన

*03సూర్యాపేట ప్రభాతవార్త,*



సూర్యాపేటసైబర్ మోసాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పబ్లిక్ క్లబ్ లో బుధవారంసీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ వారు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సెల్ డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటర్నెట్ టెక్నాలజీ బాగా పెరిగిపోయి ప్రతి ఒక్కరికి అందుబాటులో స్మార్ట్ మొబైల్స్ అలాగే ఇంటర్నెట్ అలాగే ఐ పాడ్స్ అందుబాటులో ఉంటున్నాయి. నగదు బదిలీలు బ్యాంకింగ్ వ్యవహారాల కోసం ప్రతి ఒక్క వినియోగదారుడు కూడా ఇంటర్నెట్ పై ఆధారపడినారు. ప్రతిరోజు చాలా లావాదేవీలను వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్ల ద్వారా వినియోగదారులు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో చాలా రకాలుగా సైబర్ మోసాలకు గురవుతూ ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని డిఎస్పీ తెలిపారు.సీనియర్ సిటిజన్స్ కూడా సైబర్ మోసగాళ్ల బారినపడి ఆర్థికంగా నష్టపోతున్నారు, ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ఈరోజు సీనియర్ సిటిజన్స్ కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశాము అని తెలిపారు. ఫేస్బుక్, వాట్సప్, స్కైప్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ ,() ఇలా అనేక సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలకు మెసేజ్ లు పంపిస్తూ ఫోన్ చేస్తూ బహుమతులు వచ్చాయి, మంచి ఆఫర్స్ ఉన్నాయి, సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ స్కీములు ఉన్నాయి, ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయి, ప్రమాదం జరిగినది, హాస్పటల్ లో డబ్బు కట్టాలి, ఆధార్ అప్డేట్ చేయాలి, బ్యాంక్ కు ఫోన్ నంబర్ లింక్ చేయాలి అంటూ ఇలా సామాజిక మాధ్యమాల ద్వారా లేదా మొబైల్ ఫోన్కు ఎస్ఎంఎస్ ద్వారా లేదా బ్లూ లింకు ద్వారా సమాచారాన్ని చేరవేసి మీ వ్యక్తిగత వివరాలను అందులో నమోదు చేయమంటారు అలాగే బ్యాంక్ అకౌంట్ వివరాలు ఓటిపి వివరాలను చెప్పమంటారు ఎవరు కూడా అలాంటి సందేశాలను నమ్మి వ్యక్తిగత వివరాలను అపరిచితులకు ఇవ్వవద్దు అని డి.ఎస్.పి తెలిపారు. మీకు ఫలానా కంపెనీ ద్వారా బహుమతి వచ్చింది ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలి అని బురిడీ కొట్టిస్తారు, మీకు తెలిసిన వారి సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్ చేసి మెసేజ్ లు పెడుతూ హాస్పిటల్ ఖర్చులు ఉన్నాయి ప్రమాదం జరిగింది అర్జెంటుగా డబ్బులు కావాలని మోసం చేస్తారు ఇలాంటి మెసేజ్లకు స్పందించి ఎవరు కూడా డబ్బులు పంపించవద్దు దానిలో నిజానిజాలు ముందుగా తెలుసుకోవాలి అన్నారు, మీ బ్యాంక్ అకౌంట్ లేదా ఏటీఎం లేదా క్రెడిట్ కార్డు అప్డేట్ చేయాల్సి ఉంది అని ఓటిపి వస్తుంది అని తెలిపి ఓటిపి వివరాలు తెలుసుకొని మోసాలు చేసి ఆర్థిక నష్టాలు చేస్తారు. ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం చేయాలని మోసాలకు పాల్పడతారు. మీ పిల్లలు, బంధువులు డ్రగ్స్ కేసులో, పాస్ ఫోర్ట్ కేసులో ఇరుక్కున్నారు మేము ముంబై, ఢిల్లీ పోలీసును మాట్లాడుతున్నాము అని తెలిపి వాళ్ళని కేసు నుండి కాపాడాలంటే మీరు కొంత డబ్బు చెల్లిస్తే వారిని కేసులో లేకుండా చూస్తామని భయపెట్టి డబ్బులు వసూలు చేస్తారు ఇలాంటి వాటిని అసలు నమ్మవద్దు. మీరు పలానా వస్తువు కొన్నందుకు మీకు బహుమతి వచ్చింది ఆ బహుమతి అమోంట్ మీరు అకౌంట్లో క్రెడిట్ చేసుకోవాలంటే మేము పంపే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు మీ అకౌంట్లో క్రెడిట్ చేసుకోవచ్చు అని ఫోన్ ద్వారా తెలుపుతారు అలాంటివి అసలు నమ్మవద్దు. అపరిచితులు వీడియో కాల్ చేసినప్పుడు తెలియకుండా వీడియో కాల్ అటెండ్ చేయవద్దు ఆ వీడియో కాల్ వెనకాల నగ్నంగా ఉండే స్త్రీ ఉండి మిమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉంది అన్నారు.ఎవరైనా సైబర్ మోసాల బారిన పడినట్లు గుర్తిస్తే గుర్తించిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కుపిర్యాదు చేస్తే అకౌంట్ ఫ్రీజ్ చేసి మీ డబ్బు ఇప్పించే అవకాశం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, శ్రీ। గోపికృష్ణ, సిబ్బంది ఉన్నారు

## తెలంగాణ ప్రభుత్వ అధికారిక పర్యటనలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి.

*సూర్యాపేట,6 ప్రభాతవార్త:*



పర్యటనలో భాగంగా మొదటి రోజు ఈవెంట్స్ లో పాల్గొన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి.ఈ సందర్భంగా శ్రీ పటేల్ రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ.ఆవిర్భవిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం పర్యాటక రంగానికి మేలు చేసే అవకాశాలు అనే థీమ్తో లండన్లోని ఎక్సెల్ హాల్స్ లో జరుగుతున్న 44వ వరల్డ్ టూరిజం ట్రావెల్ మార్కెట్ ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పాల్గొన్న ఎక్ఛేంజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, అధికారులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ ప్రదర్శనలో ప్రపంచవ్యాప్తంగా 125 దేశాలు, భారత్ నుంచి 10కి పైగా రాష్ట్రాలు పాల్గొంటున్నాయి అని అన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ను ప్రారంభించాము. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్శించేలా తెలంగాణ పర్యాటక అందాలు, చారిత్రక ప్రదేశాల ఛాయాచిత్రాలను డిజిటల్ స్క్రీన్లో ప్రదర్శించడం జరిగింది అన్ని. తెలంగాణ పర్యాటక స్టాల్ను యూకేలో భారత హైకమిషనర్ విక్రమ్ దురై, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హా, గోవా పర్యాటక శాఖ మంత్రి రోహన్ ఖంటే, ఒడిషా డిప్యూటీ సీఎం ప్రవతి ఫరీదా, రామోజీ ఫిల్మ్ సిటీ ఎండీ విజయేశ్వరి, తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన తిజుని తిలకించామన్నారు. అనంతరం తెలంగాణ టూరిజం ప్రమోషన్లో భాగంగా వివిధ దేశాల ప్రతినిధులతో మా బృందం కలిసి సమావేశమయ్యాము. ప్రతిష్టాత్మక లండన్ టీ ఎక్స్ఛేంజ్ చైర్మన్ ఆల్యూర్ రెహమాన్తో ప్రత్యేకంగా భేటీ కావడం జరిగింది. పర్యాటక శాఖ అభివృద్ధిలో భాగంగా విదేశీ పెట్టుబడులు, హైదరాబాద్లో టీ ఎక్స్ఛేంజ్ ఔట్లెట్ ఏర్పాటు, లండన్ ఐ తరహాలో హైదరాబాద్లో జాయింట్ వీల్ ఏర్పాటు చేయడం, తదితర అంశాల గురించి చర్చించామన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు పర్యాటక రంగపై ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రపంచ పర్యాటక యవనికపై తెలంగాణ టూరిజం తనదైన ప్రత్యేకతను చాటుతోందని అన్నారు. పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లుతున్నట్లు తెలిపారు. తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకే వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో పాల్గొన్నట్లు తెలిపారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు

# కులగణనతోనే దేశం పురోగతి చెందుతుంది

## -ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి

*వలిగొండ, ప్రభాతవార్త :*

కులగణనతోనే దేశం పురోగతి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్కుమార్రెడ్డి అన్నారు. బుధవారం వలిగొండ పట్టణంలో ఆయన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్కుమార్రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మదర్డైరీ చైర్మన్ గుత్త అమిత్రెడ్డితో కలిసి కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అధికారులు సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్రెడ్డి, ఎంఈవో భాస్కర్, ఉపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు

*సూర్యాపేట06ప్రభాతవార్త:*



పట్టణ పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ నందు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు షీ టీం మహిళా శ్రీ। నీలిమ , ఆధ్వర్యంలో సూర్యాపేట సుమారు 200 మంది విద్యార్థులకు హ నువ ానగర్లో లో షీ టీమ్స్ , సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమం దులపై, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ ంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం..కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను దీశి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబై సర్ల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు యువత లోన్ యాప్ లకు దూ రం గా ఉ ండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చు కోవాలన్నారుఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మరియు ఏ ఎస్ ఐ సాలయ్య గారు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయ ులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్న భేషరతుగా క్షమాపణ చెప్పాలి

*-కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్*

మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త

మంత్రి పదవి కోసమే తీన్మార్ మల్లన్న చిల్లర వేషాలు వేస్తున్నాడని, ముఖ్యమంత్రిని మంత్రులను తిడితే పదవి వస్తుందన్న భ్రమలోవ్యాఖ్యలు చేస్తున్న తీన్మార్ మల్లన్న భేషరతుగా క్షమాపన చెప్పకపోతే జిల్లాలో తిరగనీయమని కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అన్నారు.బుధవారం స్థానిక అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిసి హక్కులకోసం ఏనాడూ మాట్లాడని మల్లన్న ఇప్పుడు బిసిల కోసం పోరాడుతామనడం శోచనీయమన్నారు. బిసి గర్జన అంటూ సభను ఏర్పాటు చేసిబిసిల సమస్యలపై ప్రస్తావించకుండా, జిల్లా మంత్రులను, స్థానిక ఎమ్మెల్యేను కులం పేరుతో దూషించడం సరైంది కాదన్నారు. సామాజికభేసేవలతో నియోజకవర్గ ప్రజల అభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచిన బిఎల్అర్పై మాట్లాడడం శోచనీయమన్నారు. కలిసి మెలిసి ఉన్న జిల్లా రాజకీయాల్లో చిచ్చుపెట్టిన తీన్మార్ మల్లన్న, ఇక్కడ సభ ఏర్పాటు చేసిన నాయకుడు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాలలో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామకృష్ణ(అర్కె),కొమ్ము రాజా, నూకపంగ మోహన్, బత్తుల చిన్న, గూడపూరి శ్రీనివాస్, గణేష్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతో విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు అంజనేయులు, రాజేశ్వరరావు**

<u>మిర్యాలగూడ,నవంబర్ 6 ప్రభాతవార్త</u>



మిర్యాలగూడ డివిజన్ 327 నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికార, సంఘంజిల్లా కార్యదర్శి ఎం.సురేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంఘం డివిజన్ అధ్యక్షులుగా వై.అంజనేయులు,కార్యదర్శిగా పి.రాజేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎస్‌కె అబ్దుల్‌పాషా, కోశాధికారిగా పి.హరికిషన్‌లతో పాటు కార్యవర్గ సభ్యులతోకూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన అంజనేయులు, రాజేశ్వరరావులుమాట్లాడుతూఐ అందరి సహకారంతో విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు సంఘపరంగా కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సీనియర్‌కార్యనిర్వాహక అధ్యక్షులు జి.ముత్తయ్య, సంఘం జిల్లా అధ్యక్షులు జి.అమర్‌కుమార్, జి.శ్రీరాములు, పి.వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, సత్తార్, పాండురంగ, సైదులు ు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్**

<u>మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త</u>




18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదై తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు.బుధవారం పట్టణంలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలో స్వీప్ నోడల్ అధికారి మిర్యాలగూడ డిఎల్విఒ రాఘవరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఓటు రూపంలో దానిని సక్రమంగా వినియోగించుకొని సుపరిపాలన అందజేసే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలన్నారు. కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంతాలకతీతంగా ఓటుహక్కును వినియోగించుకోవడంతో పాటు మీ పరిసరాలలో ఉన్న వ్యక్తులను కూడా చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అందుకోసం భారత ఎన్నికల సంఘం పౌరులకు కల్పించిన వివిధ రకాలైన యాప్‌లనువినియోగించుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని అంబాసిడర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ హరిబాబు, ఎంఇఓ బాలునాయక్, మాస్టర్ ట్రైనీ గుడిపాటికోటయ్యయాదవ్, డిటి కల్పన, కళాశాల చైర్మన్ మహిమూద్అలీ, ఫణి పాల్గొన్నారు.

# రైతుల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

**-గిట్టుబాటు ధర, బోనస్ కలిపి క్వింటాకు రూ.2800లు ప్రకటించాలి**

**-మాజీ పిసిసి ప్రధానకార్యదర్శి మహబూబ్అలీ**

<u>మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త</u>




రైతాంగం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ పిసిసి ప్రధానకార్యదర్శి మహబూబ్అలీ అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ముందు చూపులేనిప్రభుత్వ విధానంతో అయకట్టు రైతాంగం పలు ఇబ్బందులుపడుతున్నారన్నారు. మహేంద్ర చింట్లు, 101 రకం ధాన్యం అధికంగా పండించిన రైతులు వాటిని అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులుపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఐకెపి సెంటర్లో ప్రభుత్వం ప్రకటించిన మాయిశ్చరైజ్ రాకపోగా, ధాన్యం ఎండబెడితే గింజ పగిలిపోతుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఐకెపిసెంటర్లకు ఒక్క క్వింటా ధాన్యం వచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇకపై అ రకాలు వాడకుండా ప్రభుత్వమే రద్దు చేయాలన్నారు. పచ్చి ధాన్యాన్ని రైతులుమిల్లులకు తీసుకపోతే మిల్లర్లు ఇష్టారాజ్యంగా కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు అధికారులు కానీ, స్థానిక ప్రజాప్రతినిధిగాని నేరుగా మిల్లర్లు, రైతులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని, ఇక రైతు బాధలు, సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు.బోనస్‌తో పని లేకుండా ఐకెపి సెంటర్లు, మిల్లులో ఎక్కడ అమ్మిన ధాన్యానికి క్వింటాకు రూ.2800లు ఖచ్చితంగా చెల్లించాలంటూ ప్రభుత్వంప్రకటించాలని డిమాండ్ చేశారు.

# షరతులు లేకుండా బోనస్ అందజేయాలి

**-జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి**

<u>మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త</u>



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన మేరకు ఎలాంటి షరతులు లేకుండా సన్నదాన్యానికి రూ.500 బోనస్ అందజేయ ాలనిరైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్లస మావేశంలో అయన మాట్లాడు తూ సన్నధాన్యాన్ని రైతులు కేవలం మిల్లుల వద్దనే అమ్మే అవకాశం ఉందని, ప్రభుత్వం ఐకెపి కేంద్రాలుమార్కెట్లలో అమ్మిన వారికి బోనస్ ఇస్తామని మెలికపెట్టడం రైతులను మోగించడమేనన్నారు. రైతు భరోసా రూ.7,500 ఎకరానికి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం వానకాలం సీజన్ ముగిసిపోతున్న ఇప్పటి వరకు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. రైతులు సగటున ఎకరానికి 30క్వింటాళ్లధాన్యం పండిస్తున్నారని, క్వింటాకు రూ.500ల చొప్పున బోనస్ ప్రభుత్వం బోనస్ రూ.15000 ఇవ్వాలన్నారు. రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వంబోనస్ ఎలా ఇస్తుందని, రైతులు ఎమ్మెల్యేలు మంత్రులను నిలదీయాలని కోరారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2310, బోనస్ 500 కలిపి రూ.2810 చెల్లించేలా ప్రభుత్వంపై రైతులు వత్తిడి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బారాస మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లిసైదులుయాదవ్, మాజీ ఎఎంసి డైరెక్టర్ జగదీష్, మాజీ సర్పంచ్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.




# నీటి సరఫరాకు అంతరాయం.

<u>కమిషనర్‌సూర్యాపేట 06</u>

ప్రభాతవార్త:పట్టణం రెండు రోజులు త్రాగునీరు అంతరాయం కలుగుతుందని మున్సిపాలిటీ కమిషనర్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటిని అందించు మిషన్ భగీరథ త్రాగునీటి మెయిన్ పైపు లైన్ డ్యామేజ్ అయినందున అట్టి పైపు లైన్ రిపేర్ చేయుచున్నదును రేపు గురువారం తేదీ.7.11.2024న మరియు శుక్రవారం తేదీ.8.11.2024 (2) రోజులు పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగును,కావున పట్టణ ప్రజలు సహకరించగలరు అని తెలిపారు.

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలకు ఖండన

<u>మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త</u>



బిసి గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సిఎం రేవంతరెడ్డి, ఎమ్మెల్యే బిఎల్అర్‌లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను మిర్యాలగూడ నియోజకవర్గయువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజహర్ తీవ్రంగా ఖండించారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ బిసి సమస్యలు, బిసి కమిషన్ ఏర్పాటునుచర్చించాల్సిన సభలో మల్లన్న వ్యక్తిగత విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. మంత్రి పదవి కాంక్షతో బిసి కార్డు వాడుకొని, తనకు సహకరించిన నాయకులపైవిమర్శలు చేయడం శోచనీయమన్నారు. మల్లన్న బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, ప్రధానకార్యదర్శి సంజీవ్, నాయకులు జాస్తి, అమర్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సిబ్బందికి సహకరించాలి



**సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్**

<u>మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త</u>

సామాజిక, అర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సర్వేకి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేటలో సర్వే తీరును అయన స్వయంగా పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తులో పేర్కొన్న ప్రకారంసర్వే సిబ్బంది కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఇతర వివరాలు సేకరించాలని సూచించారు. వివరాల నమోదులో తప్పులు దొర్లకుండాజాగ్రత్తగా వ్యవహరించాలని అదేశించారు. ప్రారంభమైన ఇళ్ల గుర్తింపు స్టికర్లు అంటించే పనులను, ఏ ఒక్క ఇల్లు మిస్సింగ్ కాకుండా ఎన్యుమరేటర్‌బ్లాక్‌లో కేటాయించిన ఇళ్లకు స్టికరింగ్ చేయాలన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు, శాంతినగర్‌లలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ సర్వేనుల పరిశీలించారు. అయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలున్నారు.

# మాలధారణ స్వాములకు ఘనంగా ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం

.నూతనకల్.. నవంబర్ 06 ప్రభాతవార్త

..శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని రకాల మాల ధారణ స్వాములకు 60 రోజులపాటు మండల కేంద్రంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి అతిథుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి మొదటి రోజు దాతగా ముందుకు వచ్చిన దేవిరెడ్డి నర్సిరెడ్డి కుటుంబ సభ్యులచే స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం వారి చేతుల మీదుగా గురుస్వాముల సమక్షంలో స్వాములందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు దాచేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా గొప్పదని, ఒక్కరోజు అన్నదానం చేస్తే వెయ్యి గోవులను దానం చేయడంతో సమానం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం. లో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సురకంటి చంద్రారెడ్డి, తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్, తహసిల్దార్



శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎస్సై మహేంద్రనాథ్, సేవా ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు పోలా నరసింహారావు, సేవా ట్రస్ట్ మండల అధ్యక్షులు కాముని సత్యనారాయణ గురు స్వామి, ఉపాధ్యక్షులు మూడి మధుసూదన్ రెడ్డి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి పగిళ్ల వెంకట్ రెడ్డి గురుస్వామి, గురుస్వాములు తీగల శ్రీనివాసరెడ్డి, బాణాల లింగారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, బొద్దుపల్లి అంజయ్య, కళ్లెం మధు, నాగం సుధాకర్ రెడ్డి, బద్దం ప్రశాంత్ రెడ్డి, ముత్యం ప్రసాద్ గునిగంటి మల్లయ్య, వెంకన్న గంగారెడ్డి బొద్దుపల్లి ఉదయ్ గడ్డం మహేష్ దేవరకొండ సాయి కామన్ కిరణ్ కుమార్ శివారెడ్డిమహేందర్ రెడ్డి, లింగాల రామచంద్రయ్య, వెంకన్న, అంజి, మల్లేష్, లింగమూర్తి స్వాములు, తదితర స్వాములు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

## సర్వేలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

నూతనకల్..06 ప్రభాతవార్త.



.హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ బాలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. ఏ ఒక్క ఇల్లు వదలకుండా సర్వే నిర్వహించాలని, హౌస్ లిస్టు చేసిన ప్రతి ఒక్క ఇంటికి సర్వే స్టిక్కర్ ను తప్పనిసరిగా అంటించాలని సర్వే ఎన్యుమరేటర్లకు సూచించారు. ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్. నవంబర్0 6 ప్రభాత వార్త..

రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని సోమ్లా తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే 500 బోనస్ తో పాటు మద్దతులను పొందవచ్చని సూచించారు అవకాశాన్ని



రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపిఎం కె రమణాకర్ సీసీలు ముత్తయ్య సరస్వతి నిర్వాహకురాలు సుభాని నాయకులు గుగులో రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కుల గణన చారిత్రాత్మకం

ప్రభాతవార్త, సూర్యాపే

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసేలా కులగణన ప్రక్రియను చేపట్టడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకై ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చొరవతో, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కుల గణన ప్రక్రియను చేపట్టి బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం బీసీ డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయటాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 52 శాతం ఉన్న వెనుకబడిన వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాణించేలా కులగణన నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఎన్నో ప్రభుత్వాలు మారిన సమాజంలో సింహభాగం ఉన్న



బీసీలు వర్గాల్లో మార్పు లేదని వారు మరిన్ని పదవులు రిజర్వేషన్లు పొందేలా అభివృద్ధి చెందేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైందని చెప్పారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నాయకత్వంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, ఎడ్లవీరమల్లు గంగా భవాని, శ్రీ విద్య జ్యోతి కరుణాకర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల రమేష్ నాయుడు, నేరేళ్లమధు, ఫారూఖ్, బంటు చొక్కయ్య గౌడ్, యాట ఉపేందర్, ధర్మా, కరుణాకర్ రెడ్డి, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీయూటీఎఫ్ విద్యా మహాసభలను విజయవంతం చేయాలి

తిరుమలగిరి నవంబర్ 6 ప్రభాతవార్త.



తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించుకొని 13 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈనెల 10,11 తేదీలలో ఆదిలాబా ాదు జిల్లాలో టీయూటీఎఫ్ రాష్ట్ర విద్యా మహాసభలు జరగనున్న సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి నందు తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు దామెర శ్రీనివాస్ రాష్ట్ర విద్యాసదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీయూటీఎఫ్ సంఘం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించడం కోసం, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమమే ఊపిరిగా అలుపెరగని పోరాటం చేయడం కొరకు టీయూటీఎఫ్ సంఘం చారిత్రక అవసరంగా ఏర్పాటు చేసుకోవడం జరిగి ందని, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి నిరంతరం ప్రాతినిధ్యాలు చేస్తూ ఉపాధ్యాయుల ఆకాంక్షలు నెరవేరుం ్తున్నదని, వేలాదిగా ఉపాధ్యాయులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనుటకు టీయూటీఎఫ్ అన్ని స్థాయిలలోని నాయకత్వం నిరంతరం చేసిన కృషి మరువలేనిదని, కనుక ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై టీయూటీఎఫ్ ఆరవ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు మామిడి అరవిందు, జిల్లా అధ్యక్షులు కస్తూరి కిషన్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

.సూర్యాపేట06 ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని ఏర్పాటుచేసిన జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ ను జాతీయ వాలిబాల్ క్రీడాకారులు, కానిస్టేబుల్ ప్రవీణ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వాలిబాల్ ఆట ద్వారానే తాను కానిస్టేబుల్ ఉద్యోగం సాధించానని, వాలిబాల్ తన జీవితం, తన ఆనందమని జాతీయ వాలిబాల్ క్రీడాకారులు, కానిస్టేబుల్ ప్రవీణ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జూనియర్ కాలేజ నందు బుధవారం నాడు వాలిబాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా స్థాయి టోర్నమెంట్ ను స్థానిక కౌన్సిలర్ తహెర్ పాషా తో కలిసి ప్రారంభించారు. కానిస్టేబుల్ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో వున్న నైపుణ్యం వెలికితీసి వారిని జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి తాను వాలిబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో వాలిబాల్ ఆటలు నిర్వహిస్తానని అన్నారు. తన తల్లిదండ్రులు యడవెల్లి వెంకటేశ్వర్లు, పద్మలు తనకు అండగా నిలుస్తూ తాను నిర్వహించే టోర్నమెంట్ లకు ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తహెర్ పాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు. తన లక్ష్య సాధనలో విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అజం బాబా, పిడి మల్లేషం, కౌన్సిలర్ బత్తుల జాని, విశ్వబ్రహ్మచారి, సీతారాం రెడ్డి, శ్రీనివాసులు, గడ్డం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యంలో నిర్ణీత తేమ శాతం కలిగి ఉండాలి

నూతనకల్ నవంబర్ 6 ప్రభాత వార్త.

. ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో రైతులు నిర్ణీత తేమ శాతం కలిగి ఉండాలని తాసిల్దార్ శ్రీనివాస్ రావు అన్నారు బుధవారం మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు తేమశాతం కలిగిన ధాన్యాన్ని తేవాలని ధాన్యంలో తాలు మట్టి పెల్లలు ఉండకుండా రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత ఏపిఎం కే రమణాకర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు



# జాతీయ రహదారి పైపైకి మురుగునీరు

## దుర్గంధంతో వెదజల్లుతున్న రైల్వే గేట్ ఆవరణం

## పట్టింపు లేని మున్సిపల్ అధికారులు

*ఆలేరు నవంబర్ 6 ప్రభాతవార్త*



ఆలేరు మండల కేంద్రంలో రైల్వే గేట్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులలో నిర్లక్ష్యం కారణంగా అస్తవ్యస్తంగా జరగడంతో, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, మురుగునీరు జాతీయ రహదారి రోడ్డు పైపైకి రావడంతో " వచ్చి చేరడంతో మెయిన్ రోడ్ కంపుకంపుగా మారింది. మరోవైపు అండర్ గ్రౌండ్ నిర్మాణం తర్వాత మూసే క్రమంలో గృహ సముదాయాల నుండి వచ్చే మురుగునీరు డ్రయినేజీ పైపుల ద్వారా అండర్ గ్రౌండ్ డ్రయినేజీలో కలపకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో మురుగునీరువచ్చి చేరుతుంది. పట్టణంలో మురుగునీర్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం కారణంగా రోడ్ల పైకి మురుగునీరు రావడంతో విషపూరిత క్యూలేక్స్, ఎనాఫిలిస్, తెల్ల మచ్చలతో కూడిన దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.వాటి ద్వారా అంటువ్యాధులు కలరా మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలు రావడంతో రైల్వే గెట్ పరిసరాల ప్రాంత ప్రజలు విషజ్వరాలు వచ్చి అతలాకుతలమయ్యారు. మెరుగైన ఆరోగ్యం కొరకు ఆస్పత్రుల చుట్టూ వేల రూపాయలు ఖర్చు చేసుకున్నారు. డ్రయినేజీ నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో కొన్ని చోట్ల మంచినీళ్లు సైతం కలుషితంగా మారాయని, డ్రయినేజీ నిర్మాణపనులు చేపట్టిన కాంట్రాక్టర్పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరిచి, మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చూడాలని, నిర్మాణ పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు

# మోత్కూర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## బస్ డిపో ఏర్పాటు చేయాలి

*మోత్కూర్,నవంబర్ 6, ప్రభాతవార్త :*

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి బుధవారం వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మోత్కూర్ వచ్చిన సందర్భంగా రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి న అనంతరం బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మోత్కూర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పేద విద్యార్థులు ఇంటర్మీడియట్ వరకే చదువుకొని తమ చదువులకు స్వస్తి పలుకుతున్నారని,కావున డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మరియు బస్ డిపో లేక గ్రామాలకు బస్సులు వెళ్లలేక పేద ప్రజలు తమ చదువులను అర్ధాంతరంగా ముగిస్తున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ళు ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు తమ విజ్ఞాపన అందజేసినప్పటికీ తమ ఆకాంక్ష నెరవేర్చలేదని ఎమ్మెల్సీ అయిన మీరు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నీ లుగొండ మచ్చ గిరి,ఎర్రబెల్లి నాగేశ్వర్, సోమయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల విషయంలోవాగ్వాదం

*వలిగొండ నవంబర్ 6 ప్రభాతవార్త :*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన పునరుజ్జీనంలో భాగంగా మండలంలోని సంగెం గ్రామ పరిధిలోని భీమలింగం కత్వా వద్ద 8 వ తేదిన చేస్తున్న పాదాయత్ర ఏర్పాట్ల పనుల సందర్భంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం కొట్టొచ్చినట్లు కనిపించింది. నీటిపారుదల శాఖ అధికారులేవరు ఇక్కడ కనిపిస్తలేరు ఇక్కడి పనులేం మీశాఖ వారు పట్టించుకోరాలని రోడ్లు భవానాలశాఖ ఈఈ బాలప్రసాద్ నీటిపారుదల శాఖ జిల్లా అధికారులను ప్రశ్నిస్తుండంతో అక్కడే ఉన్న డీఈ బాలకృష్ణ స్పందించి మా శాఖ గురించి నీకెందుకు, అసలు నీవెవరు అనడంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి నువ్వెంతపో అంటే నువ్వెంత అనే మాటల యుద్ధం చోటుచేసుకుంది. ఈ తతంగమంత సాక్షాత్తు జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో చోటు చేసుకోవడం గమనార్హం

# సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

*తుర్కపల్లి ,ప్రభాతవార్త :*

సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జెడ్పీ సీఈవో శోభారాణి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి అంశాలను క్లుప్తంగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంఈఓ మాలతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

# పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనను అందిస్తుందని ఆయన అన్నారు. సహకార సంఘాలు రైతులకు సేవలు అందించడంలో ముందున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కుల సమగ్ర సర్వేను సద్వినియోగం చేసుకుని సర్వే బృందాలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ పిల్లాల శేఖర్రెడ్డి, వైస్ చైర్మన్ జహంగీర్, సీఈవో కిరణ్రెడ్డి, డైరెక్టర్లు స్వామి, వెంకట్రెడ్డి, వెంకటయ్య, కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కే.అనంతరెడ్డి, దీగోజు నర్సింహాచారి, పిచ్చయ్యనగేష్, మదర్గౌడ్, పంజాల వెంకటేశం, ఏ.యాదగిరి, తదితరులు ఉన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటించి గిట్టుబాటు ధరలు పొందండ

*మోత్కూర్,నవంబర్ 6, ప్రభాతవార్త:*

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పంటల నమోదును కమిషనర్ కార్యాలయం నుండీ కేటాయించిన 15 సర్వే నెంబర్లను సీబీఈ అప్ ద్వారా పరిశీలించడమైనది. తదుపరి మోత్కూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యపు(సన్న రకం) కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడమైనది. ఈ సందర్భంగా డి ఏ ఓ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరను మరియు బోనస్ ను పొందవలసిందిగా కోరడమైనది.తేమ వచ్చిన రైతులవి తూర్పార పట్టిన వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించడం అయినది.అనంతరం రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,మండల వ్యవసాయ అధికారి కీర్తి, నాణ్యత పరిశీలన అధికారి గోపీనాథ్,సంఘం సి ఈ ఓ వరలక్ష్మి, కొనుగోలు కేంద్ర సిబ్బంది సురేష్, మార్కెట్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ రైతులు సుంకయ్య, కాంతయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# మండలంలో ఇంటింటి సర్వే

*మోటకొండూర్ ప్రభాతవార్త నవంబర్ 6*



మోటకొండూర్ తెలంగాణ ప్రజల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల తదితర వివరాలు సేకరించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నుంచి ప్రారంభం అయింది అందులో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో 58 ఎన్యుమరేటర్లు, 6 సూపర్వైజర్లు తమకు కేటాయించిన ప్రాంతంలో ఇంటింటికి తిరిగి కుటుంబాల సమగ్ర వివరాలను నమోదు చేస్తున్నారు ఈ సర్వేకు మండలంలో నీ ప్రజలు సహకరించాలనిమండల ప్రత్యేక అధికారి నామ శ్రీధర్, ఎంపీ ఓ చంద్రశేఖర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# సభ్యత్వ నమోదు

*మోటకొండూర్ ప్రభాతవార్త నవంబర్ 6*



మోటకొండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 234 సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి ,ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జోరుక ఎల్లేష్ ముదిరాజు భారతీయ కిసాన్ మోర్చా మండల మాజీ ప్రధాన కార్యదర్శి మంచాల కుమార్ బి జె వై ఎం నాయకులు కోలా మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి సర్వేను పరిశీలించిన ప్రత్యేక అధికారి జినుకల

*రాజాపేట నవంబర్ 6 ప్రభాతవార్త*



స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యామ్ సుందర్, ఎంపీఓ, రాజపేట మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్ బృందం బుధవారం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. దూది వెంకటాపూర్ లో ధాన్యము కొనుగోలు కేంద్రము( పి పి సి) ను సందర్శించి తనిఖీ చేసినారు. రాజపేట మండలం లోని నేమిల, పారుపల్లి బొందుగుల, జాల, న్యూ జాల, సింగారం, పాము కుంట, కుర్రారం గ్రామపంచాయతీలలో సందర్శించి ఎన్యుమురేటర్లు చేస్తున్న సర్వేను పరిశీలించి ఎనిమరేటర్లకు తగు సూచనలు ఇచ్చారు. ఉదయం పూట పంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ్నం ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొన్నారు.

## సొసైటీ సభ్యులచే చెరువులోకి చేప పిల్లలు

**నేరేడుచర్లనవంబర్6(ప్రభాతవార్త)**

ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేయనందున నేరేడుచర్లమండలం పెంచికల్ దిన్న ఊర చెరువులో చెరువు సొసైటీ సభ్యులు బుధవారం చేప పిల్లలను వదిలినారు .ఈ సందర్భంగా ఇంజమూరి వెంటయ్య మాట్లాడుతూ పేద మత్స్య కారులమైన తాము ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను సరఫరా చేస్తారనే ఆశతో నేటి వరకు వేచి చూసి చేయనందున సొసైటీ సభ్యులు స్వచ్ఛందంగా చెరువులో బొచ్చ , రవ్వ , రాగండీ , గడ్డి చేప నాలుగు రకాల చేప పిల్లలను సుమారుగా ఒక లక్ష పది వేల పిల్లలను పోసినట్లు తెలిపారు. చేప సంపద పెరిగిన తర్వాత చెరువు చుట్టుప్రక్కల గల గ్రామాలకు చెందిన కొందరు గతంలో దొంగతనాలకు పాల్పడుతూ సొసైటీనీ నష్టాలపాలు చేశారని ఈ సీజన్ లో స్వచ్ఛందంగా పేద మత్స్యకారుల పెట్టుబడితో చేప సంపదను పెంచుతున్నందున నష్టాన్ని చేకూర్చే వారి పట్ల చర్యలు తీసుకొని మత్స్య సంపదను కాపాడి ఆదుకోవాలని కోరారు.ఈ



కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు యామగాని నర్సయ్య , సిరికొండ నాగయ్య యామగాని లచ్చయ్య నాయిని వెంకటయ్య సిరికొండ మట్టయ్య యడవల్లి వెంకటకృష్ణ సిద్దంరాం సోమయ్య యామగాని రాంబాబు వగ్గు సైదులు కుక్కడపు ఉపేందర్ నాయిని సైదులు వలదాసు వేణు వలదాసు సునీల్ యడవల్లి సైదులు యామగాని పెద్ద శ్రీను పెండెం రాములు వలదాసు చిన వెంకటయ్య నాయిని బాలకృష్ణ సిరికొండ మధు వలదాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## సమగ్ర సర్వే నుపకడ్బందీగా చేయాలి

**నేరేడుచర్ల, నవంబర్ 6(ప్రభాతవార్త)**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేను పకడ్బందీగా చేయాలని మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలో తహసిల్దార్ సురగి సైదులు ,ఎండిఒ సోమ సుందర్ రెడ్డి లతో కలిసి సమగ్ర సర్వేను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 7220 గృహాల్లో61 మందిఎన్యూమరేటర్లు, 7గురు సూపర్వైజర్లతో సర్వే జరుగుతుందన్నారు. సర్వేలో భాగంగా మొదట ఇంటింటికి సర్వే పోస్టర్లను అంటిస్తున్నట్లు పేర్కొన్నారు, ఇంటి యజమాని నుంచి ఎన్యూమరేటర్లు పూర్తిస్థాయి సమాచారం చేకరించి ఎటువంటి తప్పులు లేకుండా దరఖాస్తును నింపి పకడ్బంది నివేదికను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేట్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన నేల సురేష్ గుప్తా

**గరిడేపల్లి నవంబర్ 6 ప్రభాతవార్త**

రైతాంగం వ్యవసాయం సాగులో ఆధునిక పద్ధతులతో పాటు ప్రకృతి వ్యవసాయం చేపట్టినట్లయితే నేల సారవంతంగా మారుతుందని ప్రకృతి ప్రేమికుడు సురేష్ గుప్తా తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో ని కె వి కే లో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా రైతులు సాగు విషయంలో మెలకువలు పాటించాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ రోజు రోజుకి భూసారం తగ్గిపోతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని ఆయన సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని తద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతాంగం అధిక దిగుబడి కోసం అనేక రకమైన మందులను పిచికారి చేసి అధిక దిగుబడి పొందుతున్నారని కానీ నాణ్యమైన దిగుబడిని సాధించలేకపోతున్నారనే విషయాన్ని గుర్తించాలని కోరారు. రైతులు కనీసం తమ కుటుంబ అవసరాల వరకైనా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని తద్వారా నాణ్యమైన ఉత్పత్తిని పొందటమే కాక కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు దేశీయ ఆవులను పెంచుకోవాలని తద్వారా ఆవు పేడను ఆవు మూత్రాన్ని ఉపయోగించుకుని సహజ సిద్ధమైన పద్ధతులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులకు మంచి మార్కెట్ కూడా ఉందని



ఆయన గుర్తు చేశారు కో ఆర్డినేటర్ డి నరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆటారి హైదరాబాద్ వారి సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై రైతు శిక్షణ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ కేవికే ద్వారా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. లయోలా అకాడమీ అగ్రికల్చర్ ఇంచార్జ్ ఎస్ జె థామస్ మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మొదట ప్రకృతి ఉత్పత్తుల ప్రదర్శనశాలను ఆయన ప్రారంభించారు ప్రదర్శన క్షేత్రాలను వారు పరిశీలించారు కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ కిరణ్, సిహెచ్ నరేష్, టి మాధురి, ఎన్ సుగంధి, ఏ నరేష్, కంప్యూటర్ ప్రోగ్రామర్ కెవికె సిబ్బందితోపాటు లయోలా అకాడమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం రాగిణి, డాక్టర్ జి జమీనా, ఉదయ్ భార్గవ్, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు విద్యార్థులు వివిధ గ్రామాలకు చెందిన 113 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే చేయాలి

**హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త:**



ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే ను పకడ్బందీగా చేయాలని సూర్యాపేట జిల్లా డిఐఓమండల నోడల్ ఆఫీసర్ వి భానునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని వేపలసింగారం గ్రామంలో చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన కుటుంబ, సామాజిక ,ఆర్థిక ,రాజకీయ ,విద్య,ఉపాధి, కులగణన ను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఈ సంధర్బంగా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సూపర్వైజర్ జె. శ్రీనివాస్ రెడ్డి ఎన్యూమరేటర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా ఎస్ రామారావు

## హుజూర్ నగర్ వక్ఫ్ ఆస్తులు కాపాడాలి

**హుజూర్ నగర్ నవంబర్ 6(ప్రభాతవార్త)**

హుజూర్నగర్ పట్టణం, నియోజకవర్గ పరిధిలో ఉన్న వక్ఫ్ భూములు ఆస్తులు కాపాడాలని మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీత్ పాషా, హాజీ అబ్దుల్ మజీద్ లు కోరారు. బుధవారం హైదరాబాదులోని వక్ఫ్ బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ అసదుల్లా గారికి వినతి పత్రం ఇచ్చి మాట్లాడుతూ హుజూర్నగర్ ఉస్మానియా మజీద్ అభివృద్ధికి కృషి చేయాలని, మసీదులో పనిచేసే ఇమామ్,మొజన్లకు ప్రతినెల వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. హుజూర్నగర్ ఉస్మానియా మజీద్ కు దుకాణాల ద్వారా అద్దెల రూపంలో లక్షల రూపాయలు ఆదాయం వస్తున్న మసీదులో అభివృద్ధి కుంటుపడిందన్నారు. వక్ఫ్ ఆస్తులు కాపాడటానికి న్యాయవాదులను



నియమించి న్యాయ పరమైన రక్షణ సాధించాలని కోరారు. మరో మూడు నెలల్లో రంజాన్ మాసం ప్రారంభం కానందున మసీదులలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా ఎస్ రామారావు

**హుజూర్ నగర్ నవంబర్ 6(ప్రభాతవార్త)**

హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్ గా పనిచేస్తున్న సోమపంగు రామారావు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ (నీతిది) గా బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పేద ,బడుగు, బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థుల విద్య అభివృద్ధికై కృషి చేస్తానని తెలిపారు. పేదరికంతో నేను ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చానని కష్టపడితే ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని అన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని కళాశాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చందా అప్పారావు, అధ్యాపకులు బి సైదిరెడ్డి, సునంద,మాజీ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్, జి సైదులు,శీతిది కోఆర్డినేటర్ ప్రియాంక,, డాక్టర్ నగేష్ , బాలరాజ్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తీ.నాగార్జున, వెంకటేశ్వర్లు, స్వాతి, నిఖిల్, శ్రీనివాస్, శ్రీకాంత్, మాలతి, మట్టయ్య ,యోగి, వెంకన్న ప్రవీణ్ , అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**మేళ్లచెరువు నవంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని 14 గ్రామ పంచా యతీల పరిధిలో గల అన్ని గ్రామాల్లో బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు నమోదు చేసే సమగ్ర ఇంటింటి సర్వే



కార్యక్రమాలను మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.పద్మ, తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భం గా మండల స్పెషల్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి సర్వే కార్య క్రమాలకు అన్ని గ్రామాల ప్రజలు, పెద్దలు, అన్ని పార్టీల నాయకులు, అన్ని శాఖల అధికారులు, అన్ని శాఖల సిబ్బంది ప్రతి ఒక్కరు సహకరించాలని, మండలంలో నూటికి నూరు శాతం సర్వే నమోదు కావాలని, విజయవంతం కావాలని కోరారు. ఈ సర్వే కార్య క్రమాల్లో సూపర్ వైజర్లు కాకుమాను వెంకటరెడ్డి, మహ్మద్ మోషన్ బాబా, కన్నెకంటి శైలజ, దేవిశెట్టి రమణ, చింతలచెరువు గోపి, పొనగండ్ల నారపురెడ్డి, హబీబున్నీసా, రాంశెట్టి శ్రీనివాస్, చలికంటి నరేష్, హసావత్ సుశీలతోపాటు 96 మంది ఎన్యుమరేటర్లు, పలు శాఖల సిబ్బంది

## శ్రీగణపతి స్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

**మేళ్లచెరువు నవంబర్ 6 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియ నాగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో



కార్తీక మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం గణపతి స్వామి వారికి సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, కార్తీక దీపప్రార్ధనలు, విశేష అర్చనలు, అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్ర్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

. తిరుమలగిరి నవంబర్ 06 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని మామిడాల,రాజన్న కోక్యానాయక్ తండ ఐకెపి దొడ్డు రకం కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ దొడ్డు రకం ధాన్యం17శాతం తేమ మించకుండా, తాలు మట్టి పిల్లలు లేకుండా శుభ్రం చేసుకుని కేంద్రానికి తీసుకొచ్చినట్లయితే ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్కు ఏ గ్రేడు రూ2320లు బి గ్రేడ్ రూ2300లు పొందవచ్చు అని తెలిపారు. నిర్వాహకులు కూడా ప్రభుత్వ నిబంధన ప్రకారంగానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. రైతు పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ధాన్యాన్ని కేంద్రాలలో పూసిన సీరియల్ ప్రకారం కొనుగోలు జరుగుతాయని ఓపికతో రైతులు ప్రభుత్వ ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని అమ్ముకోవాలని తద్వారా



ప్రభుత్వం ఇచ్చే మంచి గిట్టుబాటు ధరను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల ప్రత్యేక అధికారి నరసింహారావు, తహశీల్దార్ హరి ప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఎంపీఓ బీమ్ సింగ్, అర్ ఐ మాగ్దూమ్ బాబా ఏపీఎం మధుసూదన్, రైతులు,హమాలీ, కొనుగోలు కమిటీ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు

## రైతు సంక్షేమ కమిషన్ రైతుల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తుంది

తుంగతుర్తి. నవంబర్ 6. ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రైతు సంక్షేమ కమిషన్ దేశానికే ఆదర్శంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ఉపయోగపడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫస్ట్ సైడ్స్. ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ తుంగతుర్తి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ కమిషన్ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏర్పాటు కాలేదని అన్నారు. రైతుకు కావలసిన విత్తనాలు. ఎరువులు అందుబాటులో ఉంచి రైతు శ్రేయస్సు కోసం పాటుపడతామన్నారు. రైతు సంక్షేమ కమిషన్ కు ఇంకా విధి విధానాలు రూపొందాలేదని త్వరలో విధివిధానాలు రూపొంది అమల్లోకి వచ్చినట్లయితే వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తాయన్నారు. ముఖ్యంగా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రతి పెస్టిసైడ్ డీలర్స్ రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను. మన్నికైన పురుగు మందులను మాత్రమే అమ్మాలని కోరారు . రాష్ట్ర



ముఖ్యమంత్రి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రైతు సంక్షేమ కమిషన్ అధ్యక్షుడితోపాటు ఏడుగురు సభ్యులను ప్రభుత్వం నియమించిందని అన్నారు. తనను రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అ తన శక్తి వంచన లేకుండా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తానన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలకృష్ణ తో పాటు తిరుమలగిరి. అర్వపల్లి. నాగారం. నూతనకల్లు. మద్దిరాల వ్యవసాయ శాఖ అధికారులు నాగేశ్వరరావు. గణేష్ .కృషకాంత్. మురళి. మల్లారెడ్డి. డివిజన్ పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్ తుంగతుర్తి డివిజన్ కమిటీ అధ్యక్షులు పూసపెల్లి యాదగిరి. ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న. గౌరవ అధ్యక్షులు గుండా ఈశ్వరయ్య. కోశాధికారి నాగిరెడ్డి. తోపాటు వివిధ మండలాల పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు

## రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

తుంగతుర్తి. నవంబర్ 6.

తుంగతుర్తి రైతు పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఈ విషయంపై రైతులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రామన్నగూడెం ఐకెపి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యాన్ని కాంటావేసి తూకం వేశారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఐకెపి నిర్వాహకులపై ఉందన్నారు రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలన్నారు. ఐకెపి సెంటర్లలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులతో గానీ తాసిల్దారు కు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు ప్రభుత్వము సన్నవోడ్లకు మాత్రమే 500 రూపాయలు బోనస్ ప్రకటించిన



అన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని నేటి నుండి ప్రారంభమైన కుల గణన సామాజిక ఆర్థిక సర్వే గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం. ఎంపీడీవో శేషు కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఏపీఎం రాంబాబు తో పాటు రైతులు ఐకెపి నిర్వాహకులు పాల్గొన్నారు

## విద్యార్థిని కొట్టిన గురుకుల ప్రిన్సిపాల్

.. తుంగతుర్తి. నవంబర్ 6 ప్రభాతవార్త



విద్యార్థిని గురుకుల ప్రిన్సిపాల్ అకారణంగా కొట్టడంతో ఆ ఉపాధ్యాయుడిని విద్యార్థి తల్లిదండ్రులు నిడదీసిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుక ంది. మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఉదయి ను పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సతీష్ అకారణంగా వీపుపై బెత్తంతో కొట్టాడు దీంతో సదరు విద్యార్థి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయగా పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు తమ కుమారుడిని ఎందుకు అకారణంగా కొట్టావని ప్రశ్నించారు. కర్రతో కొట్టడంతో వీపుపై చేతులపై వాతలు పడ్డాయని ఎందుకు కొట్టావని సదర్ ప్రిన్సిపాల్ ని నిలదీశారు దీంతో తప్పు అయిందని క్షమాపణ కోరుతున్నానని తల్లిదండ్రులకు తెలపడంతో వివాదం సద్దుమణిగింది దీంతో తల్లిదండ్రులు తమ కుమారుడిని తమ వెంట ఇంటికి తీసుకుని వెళ్లారు

## నూతన వదు వరులను ఆశీర్వదించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి

..సూర్యాపేట 06 ప్రభాతవార్త:జిల్లా

కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్లో శిగిది విశ్రాంత ఉద్యోగి బెల్లి నర్సయ్య కుమార్తె వివాహ్ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు. ఆయనతో పాటుగా . నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది .శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు






## తొండ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన డిస్టిక్ వెల్ఫర్ ఆఫీసర్.

తిరుమలగిరి నవంబర్ 6 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలం తొండ అంగన్వాడి కేంద్రం బుధవారం నాడు సూర్యాపేట డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింగరావు సందర్శించారు. రికార్డ్స్ ను మరియు ఫొటోస్ ను పరిశీలించడం జరిగింది. ఆయనతోపాటు డి డబ్ల్యూ తో సూపర్వైజర్ కందుకూరి మంగమ్మ అంగన్వాడి టీచర్ మంజుల తదితరులు పాల్గొన్నారు

## 8న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జాబ్ మేళా

తుంగతుర్తి.నవంబర్ 6 .



తుంగతుర్తి నిరుద్యోగ యువతీ యువకులు ఈనెల 8న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ భరత్ కుమార్ తెలిపారు బుధవారం తుంగతుర్తి లో మాట్లాడుతూ.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్,బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఎగ్జిక్యూటివ్ కు నెలకు 18 వేల రూపాయలు,మేనేజర్ పోస్టుకు నెలకు 25వేల రూపాయలు జీతం ఉంటుందని, 22 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు.శుక్రవారం (08112024)సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మమతా హోటల్ దగ్గర గల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.వివరాల కోసం 9110549902, 9966264936 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## విద్యుత్ అధికారులపై పోలీస్ స్టేషన్లో రైతు ఫిర్యాదు

నాగారం నవంబర్ 66 ప్రభాతవార్త

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన రైతు ఆకుల నాగయ్య కు చెందిన సుమారు 90000 ఎద్దు ట్రాన్స్ఫార్మర్ వద్ద బ్రిద్యుత్ షాక్ తో మృతి చెందడంతో బుధవారం రైతు విద్యుత్ ఏఈ లైన్మెన్ నిర్లక్ష్యంతో ఎద్దు చనిపోయిందని నాగారం పోలీస్ స్టేషన్లో విద్యుత్ అధికారులపై రైతు ఫిర్యాదు చేశారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ చే పోలీసులు పంచనామ నిర్వహించారు

## శివాలయంలో ఘనంగా అన్నప్రసాదకార్యక్రమం

సూర్యాపేట 06 ప్రభాతవార్త:చివ్వెంల

మండల కేంద్రంలోని శివాలయంలో ఘనంగా అన్నప్రసాదకార్యక్రమం శ్రీ భవానీ సమేత జ్ఞాన లింగేశ్వర స్వామి క్షేత్రం వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్తీ కసోమవారం సందర్భంగా మధ్యాహ్నం ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అన్నప్రసా దస్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ఢీకొని వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:*



ద్విచక్ర వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం అర్ధరాత్రి సమయంలో కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన తిరుమల అజయ్ కుమార్ తండ్రి పర్వతాలు అనే వ్యక్తి దేవరకొండలో తన మిత్రుడైన కార్తీక్ పుట్టినరోజు వేడుకలకు హాజరై తిరిగి అతడిని తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని కొండమల్లేపల్లి గ్రామం వచ్చి సాగర్ రోడ్ నుండి తన ఇంటికి వెళ్లుచుండగా మార్గమధ్యలో అర్ధరాత్రి 12:30 గంటలకు తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు డివైడర్ కు ఢీకొనగా అజయ్ కుమార్ కు తలకు పక్కటెముకలు మెడకు తీవ్రత గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న కార్తీక్ కూడా బలంగా గాయాలపాలై దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతుడి తండ్రి తిరుమల పర్వతాలు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సభ్యత్వం నమోదులో నార్కట్‌పల్లి ముందు

*నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త*



భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదులో నార్కట్‌పల్లి మండలంలో ఇప్పటివరకు 10000 సభ్యత్వాలు నమోదు అయ్యాయని, 15000 సభ్యత్వాల నమోదును లక్ష్యంగా పెట్టుకుని ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు మండల వెంకన్న, కార్యదర్శి సభ్యత్వ ఇంచార్జ్ తాటిపాముల శివకృష్ణలు పిలుపునిచ్చారు.బుధవారం మండల అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఇప్పటివరకు సభ్యత్వాల నమోదులో నార్కట్‌పల్లి ముందుందనిప్రతి పోలింగ్ బూత్‌లో 400 సభ్యత్వాలకు తగ్గకుండా చేయ్యాలని, వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలని అన్నారు.కార్యక్రమంలో మండల సభ్యత్వ ప్రముఖ్ మేడబోయిన శ్రీనివాస్, సహాయ ప్రముఖ్ ఓబిసి జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల వీరయ్య, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు మల్లెబోయిన రమేష్, తరాల శ్రీనివాస్, రాపోలు సంతోష్, నడింపల్లి శ్రవణ్, వడ్డెగోని రామలింగం, అక్కెనపల్లి సత్తయ్య, రూపాని సత్యనారాయణ, బెక్కంటి గణేష్, మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

*....... చండూరు ప్రభాతవార్త......*

చండూరు మున్సిపాలిటీ ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. .ప్రపంచంలో ఉన్న ఏడు ఖండాలలో అంటార్కిటిక ఖండం తప్ప మిగిలిన ఆరు ఖండాలలో పంటలు పండించి ప్రపంచాన్ని పోషించడంలో కీలకపాత్ర పోషించ నున్న ట్రాక్టర్ల పాత్ర చాలా కీలకమని, ట్రాక్టర్ యజమానిగా రైతుకు సేవలందించు తున్న తమని గుర్తించి ప్రపంచ దేశాలలో మాకంటూ ఒక రోజు గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమని గుర్తు చేసుకుంటూ, ది చండూర్ మున్సిపాలిటీ అసోసియేషన్ నుండి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాపోలు వెంకటేశం , పెద్ద గోని మల్లేష్ ,సద్దల ఆంజనేయులు , మారగోని హనుమంతు , బొల్లె పల్లి రమేష్ , సల్కునూరి యాదయ్య , చెదురువెల్లి శ్రీను , మారగోని లింగస్వామి, గండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.....

# నవంబర్ 23 న మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**హాజరుకానున్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి**

*నల్లగొండ నవంబర్ 6 ప్రభాత వార్త*



ఈనెల 23న మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ బి సి రోడ్డులో గల జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మన్ లకుమల మధుబాబు తెలిపారు. నల్లగొండ పట్టణంలోని శాంతినగర్ లో గల మాల మహానాడు జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా చైర్మన్ మధుబాబు అధ్యక్షతన జిల్లా కో చైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్, సంద యాదగిరి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ రిటైర్డ్ ఎస్ఐ లింగం పిచ్చయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నమల్ల అనిల్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్లో జరగబోయే మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరుకానున్నారని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితిరాష్ట్ర కమిటీ చైర్మన్ జి. చెన్నయ్య, కో చైర్మన్లు తాళ్లపల్లి రవి, మేక వెంకన్న, ఎర్రమళ్ళ రాములు, రాజు వస్తాద్, బూర్గుల వెంకటేశ్వర్లు, కర్ణం కిషన్, బేరా బాలకిషన్, మంచాల లింగస్వామి, చెరుకు రామచందర్, గోపోజ్ రమేష్ బాబు, వినోద్, మంత్రి నరసింహ, కనకరాజు, జంగ శ్రీను, గద్దె శ్రీను, నాను, కో చైర్మన్ ల బృన్నద, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ఏ కుల రాజారావు, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఫౌండర్ చైర్మన్ నేతకానినరేష్ హాజరుకానున్నారని తెలిపారు. నవంబర్ లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాలలంతా ఐక్యంగా ఉద్యమం చేస్తూ ప్రభుత్వాలకు, వర్గీకరణ మద్దతుదారులకు చెంపపెట్టుగా నల్లగొండ జిల్లాలో జరిగే మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు మాల మహానాడు నాయకులు, కార్య కర్తలు, మాల ఉద్యోగస్తులు, కవులు, కళాకారులు, అధిక సంఖ్యలో పాల్గొని వర్గీకరణ వ్యతిరేకించి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చింతపల్లి లింగమయ్య, జిల్లా కమిటీ సభ్యులు భోగరి అనిల్, పురం వేణు, ఎంప్లాయిస్ కల్చరల్ సెక్రెటరీ ఈసం యాదగిరి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ రొయ్య కిరణ్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముడుసు బిక్షం, నల్లగొండ నియోజక వర్గ కో కన్వీనర్ అన్నిమల లింగస్వామి, గుర్రంపూడ్ మండల కన్వీనర్ ముసుకు పృథ్వి, నల్లగొండ పట్టణ కన్వీనర్ గండ మల్లవిగ్నేష్, కనగల్ మండల కో కన్వీనర్ నితీష్, తదితరులు పాల్గొన్నారు.

# బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం

**పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా**

**రానున్న స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి**

**ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం**

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

*పెద్ద అడిశర్లపల్లి 06నవంబర్ ప్రభాతవార్త:*



బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం పిఏపల్లి మండలం అంగడిపేట గేట్ వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు.పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు.మహిళలకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డడు అని తెలిపారు.బతుకమ్మ చీరెలు అన్నడు, 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాపీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అన్నడు అని గుర్తు చేశారు.దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.రుణమాఫీ డిసెంబర్ 9, 2024 వరకు చేస్తానని ఇప్పుడు అంటున్నారు, అది కూడా 3లక్షల మందికే అట ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని ఆయన గుర్తు చేశారు.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద మోసం నిరుద్యోగ యువత పై అరాచకం చేస్తున్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజ్యంగా ఫలాలు దక్కకూడదా రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతాడు, రేవంత్ మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నడు రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడున్నారు. అధికారం వచ్చాక పత్తా లేకుండా పోయారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యాపు రావు, మునగాల అంజి రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, వంగాల కృష్ణ రెడ్డి, రమావత్ దామోదర్, మద సుధాకర్ గౌడ్,దేపవత్ నరేందర్, రవి కుమార్,రమావత్ రవి నాయక్,విష్ణువర్ధన్ రెడ్డి,కిషన్,చైత్యన,తదితరులు ఉన్నారు

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

*నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త*

మండలం రోజులు దీక్షగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుని నియమాలను పాటించే ఆయ్యప్ప మాలాధరులకు, భక్తులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యమని బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో మాజి ఎంపిటిసి ఐతరాజు యాదయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు.ఎంతో మహిమగల అయ్యప్ప మాలాధరణ చేసిన భక్తులకు దాలు ముందుకు వచ్చి అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని, దాతలు ఇదే విధంగ ఆముందుకు వచ్చి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమ వంతు సహాయ సహకారాలను అందించి అయ్యప్ప మాలాధరులకు వసతుల కల్పన ఏర్పాటు చేయాలని , దీక్షా కాలంలో స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో 20 ఏళ్ళ క్రితం అయ్యప్ప దేవాలయం నిర్మించారు, కాగా తాజా, మాజి ఎమ్మెల్యేల సహకారంతో అన్నదానంకు ప్రత్యేక ఏర్పాట్లకు నిధులు అందించి చేయించినప్పటికి ప్రస్తుతం ఆలయంలో భక్తులకు, స్వాములకు అన్నదానం చేయకుండా వేరే దేవాలయంలో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడానికి గల కారణాలు ఎమిటని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో అయ్యప ్ప భక్తులు మట్టిపల్లి యాదగిరి, నాగరాజు, ఎంపిటిసిల ఫోరం మాజి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, దోసపాటి ప్రసాద్, చల్లా వాసుదేవ్, దోసపాటి విష్ణుమూర్తి, కోటయ్య, వేణు, భాస్కర్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, అమరవాది రాములు, ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు, సిలివేరు గిరి, వేముల సత్తయ్య, వీసం బాలరాజు, ఐలయ్య, సంతోష్, నల్లగొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సిబ్బందికి సహకరించాలి తప్పుడు సమాచారం ఇవ్వవద్దు

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

*01 ప్రభాతవార్త, సూర్యాపేట*



బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీలోని 16వ వార్డు 100ఫీట్ రోడ్ వద్ద జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిఫ్టింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక్క ఇంటిని కూడా వదలకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 16 వార్డు నందు 7 బ్లాకు లు 1130 గృహాలు,8 మంది ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్, స్పెషల్ అధికారులు నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. 6 తేదీ నుండి 7వ తేదీ వరకు హౌస్ లిఫ్టింగ్ సర్వే చేస్తారని తదుపరి 8వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటిని కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. 8 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని  సమాచారం లో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే అన్నిటికీ ఉపయేగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో 23 మండల ,మున్సిపాలిటీలు కలిపి మొత్తం 3, 57,071 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 2601 మంది ఎన్యుమరెటర్స్, 263 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రక్రియకు నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా, ప్రత్యేక అధికా రులు,సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు డేటా ఎంట్రి చేయడం జరుగుతుందని అందుకు సంబంధించి డేటా ఏంటి సిబ్బందిని కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రి జరిగినప్పుడు ఎన్యుమరెటర్స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు ,మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, సూపర్వైజర్ ప్రసిద్ధు, ఎన్యుమరెటర్ నాగమణి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వద్దు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

*సూర్యాపేట 6 ప్రభాతవార్త:*



పట్టణ పరిధిలోని 16వ వార్డు 100ఫీట్ రోడ్ వద్ద జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిఫ్టింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక్క ఇంటిని కూడా వదలకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 16 వార్డు నందు 7 బ్లాకు లు 1130 గృహాలు,8 మంది ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్, స్పెషల్ అధికారులు నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. 6 తేదీ నుండి 7వ తేదీ వరకు హౌస్ లిఫ్టింగ్ సర్వే చేస్తారని తదుపరి 8వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటిని కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. 8 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని  సమాచారం లో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే అన్నిటికీ ఉపయేగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో 23 మండల ,మున్సిపాలిటీలు కలిపి మొత్తం 3, 57,071 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 2601 మంది ఎన్యుమరెటర్స్, 263 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రక్రియకు నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా, ప్రత్యేక అధికారులు,సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు డేటా ఎంట్రి చేయడం జరుగుతుందని అందుకు సంబంధించి డేటా ఏంటి సిబ్బందిని కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రి జరిగినప్పుడు ఎన్యుమరెటర్స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు ,మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, సూపర్వైజర్ ప్రసిద్ధు, ఎన్యుమరెటర్ నాగమణి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# పత్తి కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదు



*వలిగొండ, ప్రభాతవార్త :*

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట కొనుగోళ్ళలో అవకతవకలు జరగకుండా ఉంచాలని, రైతులు నష్టపోయే విధంగా వ్యవహించవద్దని, నిబంధనలు ఉల్లఘించే ఉపేక్షించేది లేదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి అన్నారు. మండలంలోని నెమలికాల్వ గ్రామంలో శ్రీవేంకటేశ్వర సాయి జిన్నింగ్ మిల్లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామ్యేలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మందుల సామ్యేలు మాట్లాడుతూ .. రైతు పండించిన ప్రతి గింజ, ప్రతి పత్తి బుగ్గ రైతు చెమట చుక్క కష్టం అని, రైతులను కాంటాలలో తేమ సాకుతో రైతులను మోసం చేస్తే సహించబోమని అన్నారు. గత ప్రభుత్వం మంత్రులు బావబామర్దులు 10 నెలల్లోనే వందేళ్ళ విధ్వంసం జరిగిందని విమర్శిస్తున్నారని, అందుకే ప్రజలు బుద్ధి చెప్పి అహంకార దోరణి వీడకుండా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెలలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇవ్వడానికి శ్రీకారం చుట్టనున్నారని,ఈ ప్రజాపాలనలో మీ జిమ్మిక్కులు నడవవని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, చెలిదే నాగేశ్వర్, చెరుకు శివయ్య, భీమా నాయక్, మార్కెట్ కార్యదర్శి వెంకటలక్ష్మి, నూతి రమేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైపల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

## బీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే రేవంత్ రెడ్డి మా సై అయిపోతావ్

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

*భువనగిరి ,నవంబర్ 6 ప్రభాతవార్త :*

ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుతాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి బెదిరించే నీచ సంస్క ృతికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగజారిందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ ఆరోపించారు .బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు .నాకు ఆత్మకూరు మండలంలో ఉన్న వ్యవసాయ భూముల్లో వ్యవసాయం చేసుకుంటుకుంటే పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం తనను అప్రతిష్ట పాలు చేయడం కుట్రలో భాగంగా పోలీసులచే నోటీసులు ఇప్పించారని ఆయన ఆరోపించారు.ప్రజా పాలన పేరుతో ప్రతిపక్ష పార్టీ నేతలపై, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని,  మాకు కేసులు కొత్తేం కాదని, భయపడే ప్రసక్తే లేదని, ఎన్నికల ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ వైఖరిని ఎండ గట్టి తీరుతామని ఆయన హెచ్చరించారు., .రేవంత్ రెడ్డి సర్కార్ దమనకాండ కొనసాగిస్తుందని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.అసాంఘిక కార్యకలాపాలు రేవంత్ రెడ్డికి అలవాటేనని, ఆయనలాగే అందరూ ఉంటారనుకోవడం పొరపాటన్నారు. మొన్న కేటీఆర్ బావమరిది గృహప్రవేశం పార్టీ చేసుకుంటే కూడా రేవంత్ విషం చిమ్మాడని,చివరకు నా సొంత వ్యవసాయ క్షేత్రంలో నేను ఇల్లు నిర్మిస్తుంటే నా పైన కూడా పోలీసుల చేత నోటీస్ ఇప్పించాడన్నారు. పాలన చేతగాక పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యం చేస్తుండని, రైతుల ధాన్యం కొనేదిక్కులేకుండా పోయిందన్నారు. పెంచుతామని పెన్షన్లకు దిక్కులేదని. పాదయాత్రలు అంటూ, మూసి సుందరీకరణ అంటూ రేవంత్ రెడ్డి ఫోజులిస్తున్నాడని బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. జిల్లాలో పాలను పడకేసిందని, ఖబడ్దార్ రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జోలికొస్తే మాడి మసై పోతావని ఆయన హెచ్చరించారు.. వరి కోతలు మొదలై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ రైతుల ధాన్యం కొనేదిక్కులేదని, గిట్టుబాటు ధర లేక, బోనస్ లేక రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమితి నాయకులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,ఓం ప్రకాష్,జిల్లా నాయకులు కుతాడి సురేష్,,వల్లపు విజయ్,గాజుల నవీన్ గౌడ్, బతక అశోక్, తదితరులు పాల్గొన్నారు

